APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com




పార్లమెంట్ సాక్షిగా గుండాగిరి.. 2లో



## విలేకరులు కావలెను!

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిజాలను నిర్భ-యంగా చెబుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 770940 09973 నంబర్‌లో సంప్రదించగలరు.

- నీలగివార్త న్యూస్ నెట్‌వర్క్

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 20-12-2024 | సంపుటి : 15 | సంచిక : 161 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



### బలగం క్లైమాక్స్ సింగర్

## మొగిలయ్య కన్నుమూత

**కిడ్నీలు ఫేయిల్యూరై తీవ్ర ఆనారోగ్యంతో మృతి**

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
కమెడియన్ గా మంచి గుర్తింపు పొందిన వేణు యెల్దండి దర్శకత్వం లో దిల్ రాజు బ్యానర్ పై నిర్మించిన బలగం సినిమా తెలంగాణ లో ఎంత ప్రభంజనం సృష్టించిందో అందరికి తెలిసిని విషయ-ఁమే. ఈ సినిమాలో క్లైమాక్స్ సాంగ్ తోడుగా మాతో ఉండి నీడగా మాతో నడిచి పాట ప్రజల గుండెలను హత్తుకుంది. ఈ పాటనే సినిమాకు గుండెకాయ అయ్యింది. ఈ పాట పాడిన వరంగల్ జిల్లా దుగ్గొండి కి చెందిన కొంరమ్మ,

మిగతా 2వ పేజీలో...

# కేటీఆర్‌పై రేవంత్ కుట్ర

- సీఎం రేవంత్‌రెడ్డి కక్షసాధింపులో భాగమే
- కావాలనే కేటీఆర్‌ను కేసులో ఇరికించే యత్నం
- బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవన్‌కుమార్ ధ్వజం



**నీలగిరివార్త - హైదరాబాద్ :**
మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను అక్రమ కేసుల్లో ఇరికించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బరితెగించి దురుద్దేశపూర్వకంగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ శ్రవణ్ దాసోజు మండిపడ్డారు. సొంత వైఫల్యాలను కప్పి పుచ్చుకోవటానికి ఫార్ములా రేస్ వ్యవహారంలో కేటీఆర్ పై కేసులు పెట్టించారని విమర్శించారు. ఇది రేవంత్ రెడ్డి తిరోగమన మనస్తత్వాన్ని బయట పెడుతోందని దుయ్యబట్టారు. 'కేటీఆర్‌పై రేవంత్ రెడ్డి చేసిన నిరాధార ఆరోపణలు పూర్తిగా దురుద్దేశంతో కూడుకున్నవన్నారు. ఇది ప్రజలను తప్పుదోవ పట్టించడానికి, తన సొంత అసమర్థత నుండి దృష్టి మరల్చడానికి రూపొందించబడిన రాజకీయ దుష్ప్రచారం తప్ప మరొకటి కాదని వ్యాఖ్యానించారు. కేటీఆర్ ఎల్లప్పుడూ చిత్తశుద్ధితో వ్యవహరించారు. తెలంగాణలో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ రంగానికి పూర్తి ప్రోత్సాహం ఇచ్చారన్నారు. కెటిఆర్ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో తెలంగాణ ప్రపంచ పెట్టుబడి గమ్యస్థానంగా అవతరించిందని పేర్కొన్నారు. ఆయన అవిశ్రాంత ప్రయత్నాలు గణనీయమైన రీతిలో అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించాయని పేర్కొన్నారు. ఎలక్ట్రికల్ వాహనాల రంగంలో తెలంగాణ స్థానాన్ని బలోపేతం చేయటంతోపాటు మన యువతకు అర్థవంతమైన ఉపాధి అవకాశాలను సృష్టించాయన్నారు. ఆయనపై జరుగుతున్న ఈ దుష్ప్రచారం తెలంగాణ ప్రగతికి, ఆకాంక్షలకు అవమానం అని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ

మిగతా 2వ పేజీలో...

## ఏ1 కేటీఆర్.. ఏ2 అర్వింద్‌కుమార్!

- ఫార్ములా ఈ - రేసు ఎఫెక్ట్
- 55 కోట్ల అవినీతిపై అభియోగం
- ఏసీబీ కేసు



**హైదరాబాద్ - నీలగిరివార్త :**
ఎట్టకేలకు కెటిఆర్ మెడకు ఈ కార్ రేసింగ్ అవినీతి ఉచ్చు బిగుసుకుంటోంది. దీనిపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేసిన కెటిఆర్‌పై కేసు నమోదు అయ్యింది. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై కేసు నమోదైంది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా-ఈ కార్ రేసు వ్యవహారంలో పురపాలక శాఖ మాజీ మంత్రి కేటీఆర్‌పై విచారణ జరిపేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇవ్వడంతో తదుపరి చర్యలకు ప్రభుత్వం ఉపక్రమించింది. అందులో భాగంగా ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాల్సిందిగా అవినీతి నిరోధక శాఖ(అనిశా)కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) శాంతికుమారి మంగళవారం లేఖ రాశారు. ఫార్ములా రేసు పూర్వాపరాలు, అనుమతి లేకుండానే హెచ్ఎండీఏ ఒప్పందం చేసుకోవడం, ఆర్‌బీఐ అనుమతి లేకుండా రూ.46 కోట్ల మేర విదేశీ కరెన్సీ చెల్లించడం వంటి వ్యవహారాలపై పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి ఫిర్యాదు మేరకు ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇందులో కేటీఆర్‌తోపాటు పురపాలకశాఖ అప్పటి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్‌ను, చీఫ్ ఇంజినీర్‌ను బాధ్యులుగా పేర్కొన్నారు. అధికారులపై విచారణకు ప్రభుత్వం ఇంతకుముందే అనుమతి ఇచ్చింది. కేటీఆర్‌పై కేసు నమోదుకు గవర్నర్ నుంచి అనుమతి కోరగా, సుమారు నెల రోజుల తర్వాత ఇటీవల అనుమతి లభించింది. దీంతో ఏసీబీ విచారణ వేగవంతం చేసింది. ఫార్ములా- ఈ ఆపరేషన్స్, ఎస్ నెక్స్ట్ జెన్, పురపాలకశాఖల మధ్య 9, 10, 11, 12వ సీజన్ల కార్ రేస్‌లు నిర్వహించేలా ఒప్పందం కుదిరింది. 2023 ఫిబ్రవరి

మిగతా 2వ పేజీలో...

**కేటీఆర్ స్కెచ్‌తో రేవంత్ ఇరుక్కున్నారా?** 2లో



## విడుదలైన పట్నం!


- చర్లపల్లి జైలు నుండి బయటకొచ్చిన మాజీ ఎమ్మెల్యే
- విజయ సంకేతం చూపుతూ బయటకొచ్చిన నరేందర్‌రెడ్డి
- పార్టీ కేడర్‌లో జోష్

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
కొడంగల్ మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి, చర్లపల్లి జైలు నుంచి ఈరోజు సాయంత్రం విడుదల అయ్యారు. చర్లపల్లి జైలు నుండి విడుదలైన నరేందర్ రెడ్డికి బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఇక నరేందర్‌రెడ్డి కార్యకర్త లకు అభివాదం చేస్తూ విజయ సంకేతం చూపుతూ పార్టీ కేడర్‌లో జోష్ నింపారు. వికారాబాద్ జిల్లా లగచర్ల లో అధికారులపై దాడి చేశారన్న అభియోగాల కేసులో అరెస్టయి, జ్యుడీషి యల్

మిగతా 2వ పేజీలో...

## కొరుకుడుపడని కొయ్యగా ఢిల్లీ!

- ఈ సారైనా కమలనాథుల కల నెరవేరేనా?
- రెండు నెలల్లో ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు
- ప్రజాకర్షక పథకాలతో రెండుసార్లు ఆమ్ ఆద్మీకి పట్టం
- మురికివాడల్లో నివసించే పేదలు ఆప్ ఓటు బ్యాంకు
- కోర్ ఓట్ బ్యాంకు విస్తృతికి బీజేపీ వ్యూహం
- తెరవెనుక రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వ్యూహాలు
- బీజేపీ ఆరెస్సెస్ మధ్య మెరుగైన సమన్వయం కోసం ప్రయత్నం
- పకడ్బందీగా అభ్యర్థుల ఎంపిక.. బలమైన అభ్యర్థుల కోసం గాలం



వచ్చే ఏడాది ప్రారంభంలో 70 స్థానాలకు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, మూడు ప్రధాన రాజకీయ పార్టీలు బీజేపీ, ఆప్, కాంగ్రెస్ ఇప్పటి నుంచే ఓటర్లను ఆకర్షించే పనిలో పడ్డారు. భారతీయ జనతా పార్టీ కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగింది. కానీ దేశ రాజధాని ఢిల్లీలో మాత్రం మూడు దశాబ్దాలుగా అధికారం ఆ పార్టీకి అందని ద్రాక్షగా మిగిలిపోయింది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ కలిసి పోటీ చేసినా సరే క్లీన్ స్వీప్ చేసిన కమలదళం అసెంబ్లీ ఎన్నికలు వచ్చేసరికి చతికిలపడుతోంది. చివరిసారిగా 1993లో గెలుపొందిన ఆ పార్టీ మళ్లీఇప్పటివరకు అధికారం చేజిక్కించుకోలేకపోయింది. 2లో

## ఓ ఆర్ ఆర్ టెండర్లపై సిట్!

- అవినీతి అక్రమాలను వెలికి తీస్తామని వెల్లడి
- అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన

**హైదరాబాద్, నీలగిరివార్త :**
ఔటర్ రింగు రోడ్డు టెండర్లపై విచారణకు ఆదేశిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఓఆర్ఆర్ పై విచారణ జరిపేందుకు సిట్ ఏర్పాటు చేస్తామని సీఎం అన్నారు. సభ్యుల ఆమోదంతో విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ఓఆర్ఆర్ టెండర్ల లీజుపై విచారణకు సిట్ ఏర్పాటు చేస్తామని, త్వరలోనే విధివిధానాలు ప్రకటిస్తామని అన్నారు. ఓఆర్ఆర్ పై జరపాలని హరీష్ రావు కోరడం అభినందనీయమని అన్నారు. ఓఆర్ఆర్ టెండర్లను ఎన్నికలకు హడావిడిగా, అప్పణంగా తక్కువ కట్టబెట్టారని విమర్శించారు. రూల్స్ లేకుండా హడావిడిగా అప్పనంగా ఎవరికో కట్టబెట్టారని, దేశం విడిచి పారిపోవాలనే ఓఆర్ఆర్ టెండర్లను అమ్ముకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర స్థాయి-ఁలో విరుచుకుపడ్డారు. ఈ క్రమంలో ఎన్నికల ముందు చేసిన ఆరోపణలకు అనుగుణంగా ఓఆర్ఆర్ టెండర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించారు.



బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరిక మేరకు విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జైకా నుంచి నిధులు తెచ్చి ఓఆర్ఆర్ నిర్మించారు. దాన్ని బీఆర్ఎస్

మిగతా 2వ పేజీలో...

## రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం

- చంద్రబాబు పాలనలో ప్రశ్నిస్తే కేసులు
- స్కామ్‌ల మీద స్కామ్‌లు జరుగుతున్నాయి
- వైసీపీ కార్యకర్తలెవరూ భయపడొద్దు
- వైసీపీ అధినేత జగన్ విమర్శలు
- పోరుబాటకు సిద్ధం కావాలని పిలుపు

**నీలగిరివార్త - ఏపీ ప్రతినిధి :**
చంద్రబాబు ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం ప్రకటించిన విజన్ 420 కాదని%ా% మేనిఫెస్టోను ఎగ్గొట్టే ప్రణాళిక కాదని దుయ్యబట్టారు. విజన్ పేరుతో రంగురంగుల కథలు చేస్తున్నారని.. బాబు విజన్ చూస్తే ఆశ్చర్యమేస్తుందని ఎద్దేవా చేశారు. ఉమ్మడి అనంతరపురం జిల్లాలోని నేతలతో సమావేశంలో మాట్లాడిన జగన్%ా% ఎన్డీఏ ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు.ఆరు నెలలకే చంద్రబాబు ప్రభుత్వం మీద తీవ్ర స్థాయిలో వ్యతిరేకత కనిపిస్తోందిని జగన్ వ్యాఖ్యానించారు. ఇంతటి వ్యతిరేకత గతంలో ఏ ప్రభుత్వం మీదా లేదన్నారు. అబద్దాలు చెప్పడం, మోసం చేయడం ధర్మం కాదనేది తన నమ్మకమని జగన్ ఉద్ఘాటించారు. ఐదేళ్ల మన పాలనలో చరిత్రలో ఎప్పుడూ జరగని మార్పులు చేశామని గుర్తు చేశారు. మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్ లా భావించి అమలు చేశామన్నారు. ఆరు నెలల గడవకముందే చంద్రబాబు చెప్పిన మాటలు మోసాలై కంటికి కనిపిస్తున్నాయని జగన్ దుయ్యబట్టారు. "ఆరోజు నేను ఎన్నికల్లో చెప్పాను. చంద్రబాబును నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమే అని. చంద్రబాబును నమ్మడం అంటే పులినోట్లో తలపెట్టడమే అని.. ఇవాళ ఆరు నెలల తిరక్క ముందే అదే కనిపిస్తోంది. ఇప్పుడు ప్రతి ఇంట్లో ఒకటే మాట వినిపిస్తోంది. జగన్ పలావు పెట్టాడు. చంద్రబాబు బిర్యానీ పెడతా నన్నాడు. పలావు, బిర్యానీ రెండూ పోయాయి. ఏమీ లేకుండా చంద్రబాబు రోడ్డు మీద నిల బెట్టాడు అన్న



మిగతా 2వ పేజీలో...



## అమరావతిని త్వరగా నిర్మించే ప్రణాళిక

- మొత్తం 31 వేల కోట్లతో నిర్మాణ పనులు
- ప్రపంచ బ్యాంక్ నుంచి 15వేల కోట్లు మంజూరు
- జల్‌జీవన్ మిషన్ కింద స్వచ్ఛమైన తాగునీరు
- గ్రామకంఠ భూముల సర్వేకు ఫీజుల మినహాయింపు
- జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం
- ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

**నీలగిరివార్త - ఏపీ ప్రతినిధి :**
అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నూతన రాజధానిగా అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సమర్థతతో ముందుకెళ్లేందుకు సిద్ధమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి ఇప్పటికే మొత్తం 31 వేల కోట్లు రూపాయలు సిద్ధంగా ఉన్నట్లు ఆయన ప్రకటించారు. ఈ నిధులను ఉపయోగించి రాజధాని

మిగతా 2వ పేజీలో...

## అప్పులపై బీఆర్ఎస్ చెప్పేవన్నీ అబద్దాలే!



- అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- అబద్ధాలు చెప్పడం బీఆర్ఎస్‌కు అలవాటని విమర్శ
- బీఆర్ఎస్ చేసిన అప్పులపై వివరణ ఇచ్చిన భట్టి
- తాముఅధికారంలోకి వచ్చింతర్వాత చేసిన అప్పులు రూ 52 వేల కోట్లే!
- రాష్ట్ర మొత్తం అప్పు రూ.6 లక్షల 71 వేల కోట్లు
- కార్పోరేషన్ లద్వారాపొందిన రుణాల్ని బీఆర్ఎస్ వెల్లడించట్లేదు
- తిమ్మిని బమ్మిని చేయడంలో హరీశ్ రావు సిద్ధహస్తుదంటూ ఆగ్రహం

2లో

# కేటీఆర్ స్కెచ్‌తో రేవంత్ రెడ్డి ఇరుక్కున్నారా?

- దమ్ముంటే అసెంబ్లీలో చర్చ పెట్టండి అనడంలో అంతరార్థమేమిటి?
- నిజాలేంటో తెలుస్తాయని రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగలేఖ
- ఈ రేస్ వల్ల ప్రభుత్వానికి 700 కోట్ల ఆదాయం : నీల్సన్ సంస్థ స్పష్టం
- దీంతో ఫార్ములా-ఈ రేస్ అంశంలో కొత్త ట్విస్ట్



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
కేటీఆర్ ఫార్ములా–ఈ రేస్ అంశంలో ట్విస్ట్ చోటుచేసుకుంది. ఫార్ములా–ఈ రేస్ అంశంలో తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఇరుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. కేటీఆర్ వేసిన స్కెచ్ తో తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఇరుక్కుపోయారని సమాచారం. దమ్ముంటే ఫార్ములా–ఈ రేస్ అంశంపై అసెంబ్లీ లో చర్చ పెట్టండి అంటూ కేటీఆర్ బహిరంగ సవాల్ విసిరారు. ఈ రేస్ వల్ల తెలంగాణ ప్రభుత్వానికి 700 కోట్ల ఆదాయం సమకూరినట్లు నీల్సన్ సంస్థ స్పష్టం చేసిందని గుర్తు చేశారు కేటీఆర్. ఈ వ్యవహారంపై కేబినెట్‌లో గంటన్నరపాటు చర్చకు వెచ్చించినట్లువార్తలు వస–ున్నాయని అన్నారు కేటీఆర్. మీడియా ద్వారా అనేక అవాస్తవ కథనాలను సైతం ప్రసారం చేయిస్తున్నారని ఆగ్రహించారు. అందుకే ఈ అంశంపై అసెంబ్లీలో చర్చ పెట్టండి. నిజాలేంటో అందరికీ తెలుస్తాయని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. ఇందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ కూడా రాయడం జరిగింది. దీంతో ఫార్ములా–ఈ రేస్ అంశంలో ట్విస్ట్ చోటు చేసుకుంది. ఫార్ములా–ఈ రేస్ ఒప్పందం పారదర్శకంగా జరిగినా ఏదో జరిగినట్లు అపోహలు సృష్టిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.

# ఏ1 కేటీఆర్.. ఏ2 అర్వింద్‌కుమార్!

**మొదటిపేజీ తరువాయి..**
10, 11 తేదీల్లో నెక్లెస్‌రోడ్డులో తొమ్మిదో సీజన్ రేసింగ్ నిర్వహించారు. 'అప్పటి మంత్రి కేటీఆర్ ఆమోదంతోనే ఒప్పందం కుదిరింది. శాఖాధిపతిగా ఎంవోయూ చేశా' అనిఒప్పందంపై ఐఏఎస్ అర్వింద్ కుమార్ సీఎస్‌కు సమాధానమిచ్చారు. ఈ రేసు నిర్వహించిన విదేశీ సంస్థకు హెచ్ఎండీఏ బోర్డు, ఆర్థిక శాఖ, ఆర్బీఐల అనుమతి తీసుకోకుండానే నేరుగా రూ.55 కోట్లు చెల్లించడం వివాదాస్పదంగా మారింది. ముఖ్యంగా రూ.46 కోట్ల వరకు డాలర్ల రూపంలో చెల్లించారనేది ప్రధాన అభియోగం. వీటన్నింటిపైనా అనిశా దర్యాప్తు చేయనుంది. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్నట్లు భావించిన, అనుమానించిన వారందరికీ ఏసీబీ నోటీసులు ఇవ్వనుంది. వారిని విచారించి, వాంగ్మూలాలను నమోదు చేస్తుంది. అధికార దుర్వినియోగం జరిగినట్లు తేలితే సంబంధిత ఆధారాలను సేకరిస్తుంది. ముఖ్యంగా ఇందులో నిధుల మళ్లింపు కోణం ఏమైనా ఉందా? అనే అంశంపై ఏసిబి ఎక్కువ దృష్టి సారించనుంది. ఫార్ములా సంస్థకు చెల్లించిన రూ.55 కోట్లు ఎక్కడెక్కడి నుంచి చివరికి ఎవరి ఖాతాలోకి వెళ్లాయనే కోణంలోనూ పరిశీలించే అవకాశముంది. ఫార్ములా–ఈ రేస్ నిర్వహించిన సంస్థలకు సైతం నోటీసులు జారీ చేయడానికి అవకాశముంది. అధికార దుర్వినియోగంపై ప్రాథమిక ఆధారాలు లభిస్తే అందుకు బాధ్యులైన వారి అరెస్టు తప్పకపోవచ్చు. అదే జరిగితే మున్ముందు ఫార్ములా–ఈ కార్ రేసు వ్యవహారం సంచలనాత్మకంగా మా–రుతుందని భావిస్తున్నారు. 2023, ఫిబ్రవరి 11న ఎంతో ప్రతిష్టాత్మకంగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం హుస్సేన్ సాగర్ చుట్టూ దాదాపు 2.8 కిలోమీటర్ల ఈ కార్ రేసింగ్ పెట్టింది. అయితే ఈ కార్ రేసింగ్ వ్యవహారినికి సంబంధించి దాదాపు రూ.55 కోట్ల వరకు ఆర్థిక శాఖ అనుమతి లేకుండా సంబంధిత డిపార్ట్‌మెంట్ అనుమతి లేకుండానే విదేశీ కంపెనీకి నిధులు విడుదలయ్యాయి. అయితే రూ.55 కోట్ల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని, నిధుల దుర్వినియోగం జరిగాయని ఇప్పుడు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది. ఈ నిధుల గోల్‌మాల్‌పై విచారణకు సర్కార్ ఆదేశించింది. ఆర్థికశాఖ అనుమతులకు సంబంధించి ఎక్కడా రికార్డ్సులో లేకపోవడంతో అనుమానాలు వ్యక్తమ–య్యాయి. విదేశీ కంపెనీలకు ఇంత భారీ మొత్తాన్ని ఎలాంటి అనుమతులు లేకండా ఏ విధంగా అప్పగించారని దానిపై స్పష్టత లేకుండాపోయింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.

# ఓఆర్ఆర్ టెండర్లపై సిట్!

**మొదటిపేజీ తరువాయి..**
ప్రభుత్వం అప్ప న్నంగా టెండర్‌కు అప్పగించిందని ధ్వజమెత్తారు. ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్, ఐటీ కంపెనీలను తీసుకొచ్చి హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేసింది కాంగ్రెస్ అన్నారు. క్రెడిట్ అంతా కాంగ్రెస్‌కే దక్కుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రజల అవసరాలు తీర్చాలని కృష్ణ, గోదావరి నీళ్లు తేవడానికి పీజేఆర్ ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు తీసుకొచ్చింది కూడా కాంగ్రెస్సే అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా మారడానికి కాంగ్రెస్ కారణమని వివరించారు. వేల కోట్ల ఓఆర్ఆర్ ఆస్తిని అప్పన్నంగా అమ్ముకున్నారని బీఆర్ఎస్‌పై రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజలు ఓడించబోతున్నారని తెలిసి.. అమ్మేసుకున్నారని ఆరోపించారు. దేశం విడిచిపెట్టి పోవాలనే ఉద్దేశంతోనే ఓఆర్ఆర్ ఆస్తులను గత ప్రభుత్వాధినేతలు అమ్మేసుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హరీశ్‌రావు విచారణ కోరారు. ఆయన కోరిక మేరకు సిట్ విచారణకు ఆదేశిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విధివిధానాలు కేబినెట్‌లో చర్చించి విచారణ చేయిస్తామన్నారు. ఆర్ఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించడంపై హరీశ్‌రావు స్పందించారు. ఓఆర్ఆర్ టెండర్‌పై తాను విచారణ కోరలేదన్నారు. అయినా కూడా విచారణను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ముందు టెండర్ రద్దు చేసి విచారణకు ఆదేశించాలని కోరారు.

# అమరావతిని త్వరగా నిర్మించే ప్రణాళిక

**మొదటిపేజీ తరువాయి..**
నిర్మాణం ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. 'అమరావతికి దేశవ్యాప్తంగా పర్యా టక, వ్యాపార రంగాల్లో కీలకమైన స్థానం ఏర్పడుతుందన్నారు. రాష్ట్రానికి విభిన్నమైన ప్రాధాన్యతను కలిగిన ఈ రాజధాని నిర్మాణం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చంద్రబాబు చెప్పారు. ప్రస్తుతానికి ఆర్థిక సంబంధిత అనుమతులు, భూముల స్వాధీనం, నిర్మాణ రంగంలోని ఒప్పందాలు మొదలైన వాటిపై పరిశీలన జరుగుతోందన్నారు. అన్ని దిశలలో అభివృద్ధిని పర్యవేక్షిస్తూ, ఎటువంటి అంతరాయం లేకుండా పనులు కొనసాగిస్తామని ఆయన అన్నారు. అమరావతిని ఒక సమగ్ర నగరంగా, ఆధునిక వసతులతో కూడిన మల్టీ–డెమె–న్షనల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్లాన్ చేసినట్లు చెప్పారు. 31 వేల కోట్లు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్న ఆయన, ఈ నిధుల కోసం ఎలాంటి ఆర్థిక సమస్యలు రావని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ప్రపంచ బ్యాంక్ నుంచి 15 వేల కోట్లు, హడ్కో నుంచి 16 వేల కోట్లు మంజూరు అయ్యాయని అధికారులు తెలిపారు. ప్రపంచ బ్యాంక్ దీనికిఆమోదం తెలుపుతుందని భావిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అసెంబ్లీ నిర్మాణంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు. దీంతోపాటు అసెంబ్లీ భవనాలు లోపల ఎలా ఉన్నాయనేది చూడాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజధాని నిర్మాణ పనులు మరో 30 రోజుల్లో ప్రారంభమవుతాయని అధికారులు స్పష్టం చేశారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదముద్రపడింది.. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మీడియాతో మాట్లాడిన మంత్రి కొలుసు పార్థసారథి.. కేబినెట్ నిర్ణయాలను వివరించారు. జల్ జీవన్ మిషన్ పథకం అమలు జరగకపోవడం గత ప్రభుత్వం చేసిన నష్టానికి ఉదాహరణగా పేర్కొన్న ఆయన లక్ష నుంచి లక్షన్నరకి ప్రతిపాదనలు పంపించాయి కేరళ లాంటి చిన్న రాష్ట్రాలు సైతం జలజీవన్ మిషన్ కి.. కానీ, పరిశుభ్రమైన నీటికి లక్షలాది ప్రజలు దూరమయ్యారని తెలిపారు.. అయితే, 25 శాతం కంటే తక్కువ పనులు 11,400 కోట్లు.. వాటికి రీటెండరింగ్ జరుగుతుంది.. వాటికి కేబినెట్ అనుమతి మంజూరు చేసిందన్నారు.. డోన్, ఉత్థానం, పులివెందులలో పనులు ప్రారంభించడానికి అనుమతులు ఇచ్చింది.. స్థిరమైన నీటి వనరులు వినియోగం ద్వారా త్రాగునీటి వసతి ఇవ్వాలన్నది జల్ జీవన్ మిషన్ ఉద్దేశం అన్నారు..ఇక, ఇప్పటి వరకూ డోలాయమానంలో ఉన్న అమరావతికి వరల్డ్ బ్యాంకు, ఏడీబీ నిధులు ఇచ్చాయి.

# రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం

**మొదటిపేజీ తరువాయి..**
చర్చ నడుస్తోంది" అంటూ జగన్ కామెంట్స్ చేశా–రు. చంద్రబాబును ఎవరైనా ప్రశ్నిస్తే.. ఆ ప్రశ్నించే స్వరాన్ని అణగ దొక్కుతూ రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కామ్‌ల మీద స్కామ్‌లు జరుగుతున్నాయని ఆరోపిం చారు. లిక్కర్, శాండ్ మాఫియాతో పాటు ప్రతి నియోజకవర్గంలోనూ పేకాట క్లబ్బులు నడుస్తున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యమబాట పట్టడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. విద్యుత్ బిల్లుల మీద ఈనెల 27న ఆందోళనకు పిలుపునిచ్చామని జగన్ చెప్పారు. ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులు కూడా విడుదల చేయటం లేదని విమర్శించారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు త్రై–మాసికాలు గడిచిపోయాయని.. అయినా డబ్బులు ఇవ్వటం లేదని ఆక్షేపించారు. ప్రతిపక్షంలో కష్టాలు, కేసులు సహజం. మనకూ తప్పనిసరిగా టైమ్ వస్తుంది. ప్రజలకు తోడుగా, ప్రజల తరపున వారికి అండగా గొంతు విప్పాల్సిన తరుణమిది. అప్పుడే మనం నాయకులుగా ఎదుగుతాం. నాయకులుగా ఎదగడానికి ఇదొక అవకాశం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు, నష్టాలు ఉంటాయి. కేసులు ఉంటాయి. జైల్లో కూడా పెడతారు. నేను మీ అందరికీ చెబుతున్నాను. కష్టాలు ఎల్లకాలం ఉండవు. కష్టం తర్వాత సుఖం ఉంటుంది.ఏ కష్టం ఎవరికి వచ్చినా నా వైపు చూడండి. నన్ను 16 నెలలు పెట్టారు. ప్రతిపక్షం ఉండదు. అడిగే వాడు ఉండడని నన్ను 16 నెలలు జైల్లో పెట్టారు. మరలా మన టైం వస్తుంది. జమిలి వస్తుందంటున్నారు. దేనికైనా మనం సిద్ధమే. ఎవ్వరూ, ఎక్కడా భయపడొద్దు. దేన్నైనా ఢీకొందాం. మీ అందరికీ జగన్మోహన్‌రెడ్డి, పార్టీ అండగా ఉంటుంది" అని జగన్ భరోసానిచ్చారు.

# పార్లమెంట్ సాక్షిగా గుండాగిరి..

**నీలగిరివార్త - ఇన్వెస్టిగేషన్ బ్యూరో అనిల్ భగత్ :**
ఢిల్లీ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు వాడివేడిగా జరుగుతున్నాయి. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ అనిల్ చంద్ర్ షా అంబేద్కర్ పేరు ప్రస్తావిస్తూ చేసిన వాక్యాలు చాలా దుమారం రేపుతోంది. షాను సస్పెండ్ చేయాలని లేదా షా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఎంపీలు రెండు రోజులుగా నిరసనలు చేస్తున్నారు. ఈ ఘటన పై బుధవారం సాయంత్రం షా మీడియా సమావేశంలో మాట్లాడుతూ తను అంబేద్కర్ పేరు ప్రస్తావించిన వీడియో క్లిప్పింగ్స్ లో కాంగ్రెస్ నేతలు 11సెకెన్ల వీడియోను తమ స్వలాభం కోసం ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. పూర్తి వీడియో సంభాషణ చూడాలని అన్నారు. అంబేద్కర్ ను ఓడించి సరైన గుర్తింపు ఇవ్వకుండా చేసింది కాంగ్రెస్ కుటుంబ పార్టీ గాంధీలు అని వారే భారత రత్న సొంతం చేసుకున్నారని షా అన్నారు. బుధవారం ఉదయం పార్లమెంట్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ ఎంపీలు తమ నిరసన తెలియజేశారు. అదే సమయంలో భాజపా ఎంపీలు మకర్ ధ్వర్ వద్ద నిరసన తెలుపుతున్న క్రమంలో కాంగ్రెస్ ఎంపీలు కనీస నియమాలను పాటించకుండా అటువైపుగా తోసుకుని వచ్చి



నట్లు ఎంపీ రఘునందన్ ఆరోపించారు. ఈ క్రమంలో ఎంపీ ప్రతాప్ సారంగి, ముఖేష్ రాజ్ పుత్ లను రాహుల్ గాంధీ తోసేసినట్లు ఈ ఘటనలో ప్రతాప్ సారంగి తీవ్రంగా గాయపడ్డారని రాంమనోహర్ లోహియా ఆసుపత్రికి తరలించినట్లు తలకు ఐదు కుట్లు పడినట్లు తెలిపారు. తోపులాటలో తనతోపాటుగా రాహుల్ గాంధీకి గాయాలయ్యాయి అని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సైతం స్పీకర్ కు లేఖ రాశారు. రాహుల్ గాంధీ పై భాజపా ఎంపీలు పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. జపనీస్ మార్షల్ ఆర్ట్ లో బ్లాక్ బెల్ట్ కలిగి ఉన్న రాహుల్ ఎంపీలను ఓడించడానికి కరాటే, కుంగ్ ఫూ నేర్చుకున్నారా అంటూ కమలనాథులు వ్యంగ్యంగా చమత్కరించారు. పార్లమెంట్ ఒక కుస్తీ శాల కాదు అని రాహుల్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాడు. రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలు సహజం, రాజ్యాంగాన్ని గాని ఈ వ్యవస్థను గాని వాడుకొని పని చేయదలచుకున్న వాళ్లకు రాజ్యాంగం పట్ల కనీస అవగాహన ఉండాలి. మన అవగాహన, దృక్పథం ఏవైనప్పటికీ ఒకసారి రాజ్యాంగబద్ధమైన పదవిలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగం చెప్పినట్టు నడుచుకోవాలి తప్ప మన వ్యక్తిగత ఇష్టాలకు అనుకూలంగా నడుచుకోవడం కుదరదు. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తా మని తాము చేసిన ప్రతిజ్ఞ ఏదో అలవోకగా చేసినట్టు ఆ తర్వాత తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించవచ్చు అన్నట్టు ప్రవర్తించకూడదు. ఒక వ్యక్తి రాజ్యాంగబద్ధ మైన, ప్రజా జీవితాలతో ముడిపడిన పదవిని నిర్వ హిస్తున్నప్పుడు అతను తన వ్యక్తిగత జీవితంలో ప్రవ ర్తించినట్టు ప్రవర్తిస్తా అంటే అది రాజ్యాంగ స్ఫూర్తికి పూర్తి విరుద్ధం అవుతుంది. పాలకుల వ్యక్తిగతం అనేది కూడా అధికారికమైనదే అవుతుంది. ప్రజా పర్యవేక్షణకు లోబడి నడుచుకోవాలి, పదవిలో ఉన్నవారు ప్రజలకు జవాబుదారి కాక తప్పదు, వారు ఇచ్చే సందేశాలు సమాజానికి క్రమశిక్షణ నేర్పి సామా జిక పరివర్తన వైపుగా వెళ్లేలాగా ఉండాలి కానీ పార్లమెంట్ సాక్షిగా ఎంపీలు దాడులు చేసుకోవడం దేనికి సంకేతం అని ప్రశ్నిస్తున్నా వారు లేకపోలేదు.

# అప్పులపై బీఆర్ఎస్ చెప్పేవన్నీ అబద్ధాలే!

- అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- అబద్ధాలు చెప్పడం బీఆర్ఎస్‌కు అలవాటని విమర్శ
- బీఆర్ఎస్ చేసిన అప్పులపై వివరణ ఇచ్చిన భట్టి
- తాముఅధికారంలోకి వచ్చింతర్వాత చేసిన అప్పు రూ.52 వేల కోట్లే!
- రాష్ట్ర మొత్తం అప్పు రూ.6 లక్షల 71 వేల కోట్లు
- కార్పోరేషన్ లద్వారాపొందిన రుణాల్ని బీఆర్ఎస్ వెల్లడించట్లేదు
- తిమ్మిని బమ్మిని చేయడంలో హరీశ్ రావు సిద్ధహస్తుడంటూ ఆగ్రహం

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
అప్పులపై బీఆర్ ఎస్ నేతలు చెబుతున్నవన్నీఅబద్ధాలేనని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. వివిధ కార్పోరేషన్ ల ద్వారా రుణాలు తీసుకున్న కేసీఆర్ ప్రభుత్వం వాటిని మాత్రం వెల్లడించడం లేదని చెప్పారు.
ఆర్థిక పరిస్థితిపై నేడు అసెంబ్లీలో నేడు జరిగిన స్వల్పకాలిక చర్చలో ఆయన మాట్లాడతూ, బీఆర్ఎస్ చేసిన అప్పులపై సుదీర్ఘంగా వివరణ ఇచ్చారు.
తాము అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన అప్పులు రూ 52 వేల కోట్లేనని స్పష్టం చేశారు. అబద్ధాలు చెప్పడం బీఆర్ఎస్‌కు వెన్నతో పెట్టిన విద్య అని,తిమ్మిని బమ్మిని చేయడంలో హరీశ్ రావు సిద్ధహస్తుడంటూ విరుచుకుపడ్డారు భట్టి. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేశామని పేర్కొన్నారు. రాష్ట్రం మొత్తం అప్పు రూ.6 లక్షల 71 వేల కోట్లు అప్పు ఉందని ఆయన తెలిపారు. అప్పులపై హరీష్‌రావు అనేక ఆరోపణలు చేశారని ఉన్నవి లేనట్టు, లేనివి ఉన్నట్లు చెప్పడం ఆయనకే చెల్లిందని ఫైర్ అయ్యారు.కేసీఆర్ ప్రభుత్వం తమకు వార–సత్వంగా ఇచ్చిన పెండింగ్ బిల్లుల విలువే రూ.40వేల 150 కోట్లు ఉన్నాయని అన్నారు. అప్పులు,పెండింగ్ బిల్లులు కలిపితే రూ.7లక్షల 19వేల కోట్ల అప్పు ఉందన్నారు. ఇక బీఆర్ఎస్ ప్రభుత్వం తమపదేళ్ల హాయంలో రూ .7 లక్షల కోట్లకు పైగా అప్పుల చేశారరన్నారు. కానీ వారు మాత్ర నాలుగు లక్షల కోట్లు మాత్రమే అప్పుచేశారని చెప్పుకుంటున్నారని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చాక రూ.52 వేల కోట్లు అప్పు చేశామని తెలిపారు. తప్పుడు లెక్కలు చెప్పి సభను తప్పుదోవ పట్టించారని బీఆర్ఎస్ అంటోందని సభలోనే కాదు బయట కూడా ఏది పడితే అది మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరంపై చెసిన అప్పులు తాము తీరుస్తున్నామని తెలిపారు. అలాగే ఫిషరీస్ కార్పోరేషన్ తోపాటు ఇతర కార్పో రేషన్‌ల ద్వారా సేకరించిన అప్పలను తమ ప్రభుత్వం క్రమ పద్ధతిలో చెల్లిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు రూ .26 వేల కోట్ల రూపాయిలఅప్పులు తీర్చా మన్నారు. వాళ్లలాగా తాము ప్రభుత్వ ఆస్తుల్ని అమ్మకోలేదంటూ బీఆర్ఎస్ పార్టీకి చురకలంటించారు. ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్ లీజుకు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ఏ ఆస్తులను అమ్మకుండానే హామీలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పెండింగ్ బిల్లులు, బకాయిలను క్లియర్ చేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. పదేళ్ల పాటు స్కూళ్లలో డైట్ బిల్లులు కూడా పెంచలేదు. తాము డైట్ బిల్లు పెంచామని యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కాగ్ రిపోర్ట్ లో కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం కార్పోరేషన్ అప్పులు వెల్లడించడం లేదని భట్టి గుర్తు చేశారు.



# కేటీఆర్‌పై రేవంత్ కుట్ర

**మొదటిపేజీ తరువాయి..**
సమావేశాల్లో బహిరంగ చర్చలో పాల్గొనేందుకు రేవంత్ రెడ్డి నిరాకరించడాన్ని డాక్టర్ శ్రవణ్ ప్రశ్నించారు. "రేవంత్‌కు తాను చేసిన ఆరోపణలపై నిజంగా నమ్మకం ఉంటే, బహిరంగంగా, పారదర్శకంగా చర్చకు ఎందుకు దూరంగా ఉన్నాడు? సత్యాన్ని ఎదుర్కోవటానికి అతని అయిష్టత అతని వాదనల యొక్క పొత్తును, అతని తిరోగమన శైలి రాజకీయాలను బహిర్గతం చేస్తుంది" అని విమర్శించారు. కెటిఆర్ ప్రతిష్టను దిగజార్చే రాజకీయ ప్రేరేపిత ప్రయత్నాలు ఘోరంగా విఫలమవుతాయని డాక్టర్ శ్రవణ్ విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి, శ్రేయస్సు కోసం కేటీఆర్ చేసిన అమూల్యమైన కృషి తెలంగాణ ప్రజలకు తెలుసన్నారు. రేవంత్ రెడ్డి ప్రతీకార రాజకీయాలకు ఎదురుదెబ్బ తగులుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమంపై దృష్టి సారించే నాయకులకు విలువ ఇస్తుందని, చిల్లరగా వ్యవహరిస్తూ పగబట్టే రాజకీయాలు చేసే వారికి ఇవ్వదని " అని డాక్టర్ శ్రవణ్ నొక్కి చెప్పారు.

# మొగిలయ్య కన్నుమూత

**మొదటిపేజీ తరువాయి..**
మొగిలయ్య దంపతులు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచుర్యంలోకి వచ్చారు. కొంరమ్మ భర్త మొగిలయ్య గురువారం తెల్లవారు జామున అనారోగ్యంతో మరణించారు. మొగిలయ్య వైద్య ఖర్చుల నిమిత్తం బలగం సినిమా డైరక్టర్ వేణు యెల్దండి,చిత్ర యూనిట్, ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. ఈ మధ్యే పొన్నం సత్తయ్య అవార్డు ఫంక్షన్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ మొగిలయ్య దంపతులకు స్థలతోపాటు ఇంటినిర్మాణం చేసి ఇస్తామని, వైద్య ఖర్చులు మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని ప్రకటించారు స్పీకర్ గడ్డం ప్రసాద్ ఈ మధ్యే రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. మొగిలయ్య మరణం పట్ల బలగం సినిమా డైరక్టర్ వేణు యెల్దండి, నటి నటులు సంతాపం ప్రకటించారు.

# విడుదలైన పట్నం!

**మొదటిపేజీ తరువాయి..**
రిమాండ్‌లో ఉన్న నరేందర్‌రెడ్డితో పాటు 24 మంది రైతులకు నాం పల్లి స్పెషల్ కోర్టు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. బెయిల్ మంజూ రు చేస్తూ నాంపల్లి స్పెషల్ కోర్టు కొన్ని షరతులు విధించింది. పట్నం నరేందర్ రెడ్డికి రూ.50 వేల, మిగతా వారికి రూ.20 వేల పూచీకత్తుపై బెయిల్ మంజూరు చేసింది. పట్నం నరేందర్ రెడ్డికి రెండు షూరిటీలు, మిగితా వారికి ఒక షూరిటీ ఉండాలని తెలిపింది. అంతేకాకుండా 3 నెలల పాటు ప్రతీ బుధవారం పట్నం నరేందర్ రెడ్డితో పాటు ఇతర నిందితులు విచారణకు హాజరు కావాలని కోర్టు ఆదేశించింది. నవంబర్ 11న వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో అధికారులపై స్థానికులు దాడి చేశారు. ఫార్మా పరిశ్రమ ఏర్పాటు కోసం అభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన కలెక్టర్ సహా ఇతర అధికారులు.. లగచర్లకు చేరుకున్న సమయంలో కొందరు కర్రలు, రాళ్లతో అధికారులపై దాడికి దిగారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. పలు వురు గ్రామస్తులను అరెస్ట్ చేశారు.

# కొరుకుడుపడని కొయ్యగా ఢిల్లీ పీఠం!

- ఈ సారైనా కమలనాథుల కల నెరవేరేనా?
- రెండు నెలల్లో ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు
- ప్రజాకర్షక పథకాలతో రెండుసార్లు ఆమ్ ఆద్మీకి పట్టం
- మురికివాడల్లో నివసించే పేదలు ఆప్ బలమైన ఓటు బ్యాంకు
- కోర్ ఓట్ బ్యాంకు విస్తృతికి బీజేపీ వ్యూహం
- తెరవెనుక రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వ్యూహాలు
- బీజేపీ ఆరెస్సెస్ మధ్య మెరుగైన సమన్వయం కోసం ప్రయత్నం
- పకడ్బందీగా అభ్యర్థుల ఎంపిక.. బలమైన అభ్యర్థుల కోసం గాలం

**చెన్నూరి అన్వేషి, నీలగిరివార్త ప్రత్యేకం :**
వచ్చే ఏడాది ప్రారంభంలో 70 స్థానాలకు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, మూడు ప్రధాన రాజకీయ పార్టీలు బీజేపీ, ఆప్, కాంగ్రెస్ ఇప్పటి నుంచే ఓటర్లను ఆకర్షించే పనిలో పడ్డారు. భారతీయ జనతా పార్టీ కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగింది. కానీ దేశ రాజధాని ఢిల్లీలో మాత్రం మూడు దశాబ్దాలుగా అధికారం ఆ పార్టీకి అందని ద్రాక్షగా మిగిలిపోయింది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ కలిసి పోటీ చేసినా సరే క్లీన్ స్వీప్ చేసిన కమలదళం అసెంబ్లీ ఎన్నికలు వచ్చేసరికి చతికిలపడుతోంది. చివరిసారిగా 1993లో గెలుపొందిన ఆ పార్టీ మళ్లీఇప్పటివరకు అధికారం చేజిక్కించుకోలేకపోయింది.

**రెండు నెలల్లో ఢిల్లీలో ఎన్నికలు**
మరో రెండు నెలల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి ఎలాగైనా గెలిచి తీరాలన్న పట్టుదలతో కమలదళం ఉంది. బీజేపీకి సైద్ధాంతిక మాతృసంస్థ 'రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కూడా రంగం లోకి దిగి బీజేపీ గెలుపు కోసం వ్యూహాలు అమలు చేస్తోంది. వరుసగా రెండు పర్యాయాలు గెలిచి అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ ను ఈ సారి ఎలాగైనా నిలువరించాలని ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో పార్టీ ఓటుబ్యాంకును కాపాడుకోవడంతో పాటు సామాజిక సమీకరణాలు, భావోద్వేగ అంశాలను తెరపైకి తెస్తోంది. మరోవైపు బీజేపీ, దాని అనుబంధ సంఘాలు, సంఘ్ పరివార్ ఢిల్లీలోని ప్రతి ఇంటినీ చుట్టేసే ప్రయత్నాలు చేస్తున్నాయి. తాజాగా జరిగిన 4 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో హర్యానా, మహారాష్ట్రలో అనూహ్య విజయం సాధించిన కమలదళం ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలుపొంది దశాబ్దాలుగా అందకుండా పోతున్న అధికార పీఠాన్ని కైవసం చేసుకోవాలని చూస్తోంది. ఎన్నికల తేదీలు ఇంకా ప్రకటించక ముందే అభ్యర్థుల ఎంపికకు సంబంధించిన ప్రాథమిక కసరత్తు ఇప్పటికే పూర్తిచేసింది. త్వరలోనే మొత్తం 70 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించేందుకు ఏర్పాట్లు చేసుకుంటోంది.

**పకడ్బందీగా అభ్యర్థుల ఎంపిక**
ఏ పార్టీకైనా తమ సొంత బలానికి తోడు అభ్యర్థుల బలం కూడా తోడైతేనే విజయం వరిస్తుంది. అందుకే అన్ని రాజకీయ పార్టీలు బలమైన అభ్యర్థుల కోసం గాలం వేస్తుంటాయి. ఈ క్రమంలోనే పార్టీ ఫిరాయింపులు జరుగుతున్నాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల విషయంలో



భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల ఎంపికపై తీవ్ర కసరత్తు చేసింది. క్షేత్రస్థాయిలో బలమైన ముద్ర, ఓటర్లలో ఆదరణ కలిగిన నేతలకు టికెట్ ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిసింది. అలాగే వరుసగా రెండు పర్యాయాలు ఓడిపోయిన నేతలకు ఈసారి టికెట్ ఇవ్వడం లేదు. మ–రోవైపు మీనాక్షి లేఖి, పర్వేశ్ వర్మ, రమేశ్ బిధూరి వంటి నగరవ్యాప్త ప్రభావం కలిగిన సీనియర్ నేతలను ఆమ్ ఆద్మీ పార్టీ కి వ్యతిరేకంగా ఎన్నికల వాతావరణాన్ని తయారుచేయగలరని అధినాయకత్వం భావిస్తోంది. ఎన్నికల ప్రచారంలో వారికి కీలక బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నాయి. వారితో పాటు ఆమ్ ఆద్మీ పార్టీని వీడి బీజేపీలో చేరిన రాష్ట్ర మాజీ మంత్రి కైలాష్ గెహ్లాట్‌కు జాట్ సామాజికవర్గంలో గట్టి పట్టుంది. ఆయనను నజఫ్‌గఢ్ నుంచి బరిలోకి దించే అవకాశాలు ఉన్నాయి. మాజీ ముఖ్యమంత్రి మదన్‌లాల్ ఖురానా కుమారుడు హరీష్ ఖురానాను మోతీనగర్ నుంచి పోటీ చేయించవచ్చు. మొత్తం 70 అసెంబ్లీ స్థానాల్లో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడంతో పాటు కొత్త ముఖాలను పరిచయం చేయడం కోసం సగం స్థానాలను కొత్తవారికి కేటాయించనున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అంటే కనీసం 35 స్థానాల్లో కొత్త అభ్యర్థులు బరిలోకి దిగే అవకాశాలున్నాయి. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో చావో రేవో? అన్నట్టుగా శ్రమించిన కమలదళం. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను అంతకంటే సీరియస్‌గా తీసుకుని పోరాడాలని చూస్తోంది.

**కోర్ ఓట్ బ్యాంకు విస్తృతికి బీజేపీ వ్యూహం**
ఢిల్లీలో భారతీయ జనతా పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో 30 శాతాన్ని మించిన ఓటుబ్యాంకు ప్రతిసారీ ఉంటోంది. నగరంలోని వ్యాపారవర్గాలు బీజేపీకి ఎల్లవేళలా మద్ధతుగా నిలుస్తున్నారు. వారితో పాటు విద్యాధిక వర్గాలు, కొన్ని సామాజికవర్గాలు బీజేపీకి బలమైన ఓటుబ్యాంకుగా నిలిచాయి. అయితే ప్రత్యర్థి ఆమ్ ఆద్మీ పార్టీ ఏకంగా 50 శాతాన్ని మించి ఓటుబ్యాంకు కైవసం చేసుకుంటున్నప్పుడు ఈ బలం సరిపోదు. అందుకే ఈసారి ఓటుబ్యాంకును విస్తరించుకోవడంపై కమలనాథులు దృష్టి పెట్టారు. తమ ఓటుబ్యాంకు చేజారకుండా కాపాడుకోవడం ఒకెత్తయితే కొత్త ఓటుబ్యాంకును సృష్టించుకోవడం మరో ఎత్తు. కొత్త ఓటుబ్యాంకు తయారు చేసుకోవాలి అంటే ప్రత్యర్థి ఓటుబ్యాంకును చెదరగొట్టి తమవైపు ఆకట్టుకోవాలి.

**మురికివాడలే ఆమ్ ఆద్మీపార్టీకి బలమైనఓటు బ్యాంకు!**
ఢిల్లీలోని మురికివాడల్లో నివసించే పేద, నిరుపేద ఓటర్లు ఆమ్ ఆద్మీ పార్టీ కు బలమైన ఓటు బ్యాంకుగా ఉన్నారు. ఈ క్రమంలో ఢిల్లీలోని 1,194 బస్తీలు, మురికివాడల్లో రాత్రి పూట పార్టీ నేతలు గడిపేలా కార్యక్రమాలు రూపొందించారు. ఇప్పటికే పలువురు నేతలు బస్తీ నిద్రలు చేస్తున్నారు. తద్వారా బస్తీ ప్రజల సమస్యలు తెలుసుకుని, వారికి భరోసా కల్పించవచ్చని భావిస్తున్నారు. ఉచిత పథకాలకు ఆకర్షితులై ఆమ్ ఆద్మీ పార్టీకి ఓటేస్తున్నవారిలో ఇలాంటి బస్తీ ఓటర్లే ఎక్కువ సంఖ్యలో ఉన్నారని పార్టీ నాయకత్వం గ్రహించింది. అందుకే బస్తీ ఓటర్లను లక్ష్యంగా చేసుకుని వివిధ రకాల ప్రచార కార్యక్రమాలను రూపొందించుకుంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వారికి వివరించి చెప్పడంతోపాటు వారి అవసరాలకు తగ్గ హామీలను మేనిఫెస్టోలో చేర్చేందుకు ప్రయత్నిస్తోంది.

**తెరవెనుక రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్?**
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ హర్యానా, మహారాష్ట్రలో మాదిరిగా తెరవెనుక అనేక వ్యూహాలను అమలు చేస్తోంది. ఆరెస్సెస్ జాయింట్ జనరల్ సెక్రటరీ అరుణ్ కుమార్ ఢిల్లీలోనే మకాం పెట్టి అనేక సమావేశాలు నిర్వహించారు.

**బీజేపీ ఆరెస్సెస్ మధ్య మెరుగైన సమన్వయం కోసం ప్రయత్నం**
బీజేపీ ఆరెస్సెస్ మధ్య మెరుగైన సమన్వయం కోసం ప్రయత్నిస్తున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ స్థాయికి తగ్గ నేత ప్రస్తుతం ఢిల్లీ బీజేపీలో లేరని ఆరెస్సెస్‌కు కూడా తెలుసు. అయితే వరుసగా పదేళ్లు అధికారం లో ఉన్న ఆప్ సర్కారుపై ప్రజల్లో ఏర్పడ్డ వ్యతిరేకతను కేజ్రీవాల్‌పై అస్త్రంగా మలచుకోవాలని చూస్తోంది.

**ప్రజాకర్షక పథకాలతో రెండు సార్లు ఆమ్ ఆద్మీ**
ప్రజలకు పరిమిత యూనిట్ల వరకు ఉచిత కరెంట్, ఉచిత నల్లా నీరు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి ప్రజాకర్షక ఉచిత పథకాలతో ఓటర్లను ఆకట్టుకుంటూ రెండు పర్యాయాలు అధికారం సాధించిన ఆమ్ ఆద్మీపార్టీ, రోడ్లు, మురుగునీటి నిర్వహణ, తాగునీటి సరఫరా విషయంలో విమర్శలు ఎదుర్కొంటోంది. ఢిల్లీ మద్యం పాలసీ అక్రమాల కేసు ద్వారా కేజ్రీవాల్‌పై ఇంతకాలం ఉన్న నీతి–నిజాయితీ ముద్ర కూడా చెరిగిపోయింది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ సైతం పునర్ వైభవం కోసం శ్రమిస్తోంది. ఢిల్లీలో ఆప్ ఎదుగుదల కాంగ్రెస్ పార్టీనే తీవ్రంగా దెబ్బతీసింది. ఆ పార్టీ ఓటుబ్యాంకు పూర్తిగా చెల్లాచెదురైపోయింది. ఈ సారి కాంగ్రెస్ పార్టీ ఆప్‌తో కలిసి పోటీ చేయడం లేదు.తద్వారా మైనారిటీలు, మరికొన్ని వర్గాల ఓట్లను కాంగ్రెస్ చీల్చడం కూడా బీజేపీకి కలిసొచ్చే అవకాశం ఉంది. వీటన్నింటినీ సద్వినియోగం చేసుకుంటే అధికారం చేజిక్కించు కోవడం కష్టమేమీ కాదని కమలదళం అంచనా వేస్తోంది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శుక్రవారం 20-12-2024





## దోమల నిర్మూలన మనందరి బాధ్యత



పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 19.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, చింతల ప్రాథమ ఆరోగ్య కేంద్రం, దోర్నాల సబ్ యూనిట్ పరిధిలోనీ దోర్నాల్లో సీ జనల్ డిసీజెస్ అవగాహన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్. రమేష్ బాబు, మరియు సూపర్వైజర్ కందుల. ఇజ్రాయిల్, మాట్లాడుతూ మారిన వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో పరిసరాల పరిశుభ్రతపాటించాలని,నిల్వ నీరు లేకుండాచూసుకోవాలని, తద్వారా వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు, సీజనల్, డిసీజెస్,రాకుండా నిరోధించవచ్చుననీ అన్నారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలన్నారు. కొబ్బరి బోండాలలో, టైర్లలో నీరు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోఆరోగ్య కార్యకర్త జంకె.వెంకటేశ్వర రెడ్డి,ఏ.ఎన్.ఎం. నాగలక్ష్మి,ఎం.ఎల్.హెచ్. పి. సౌజన్య, ఆశలు రాణెమ్మ, రాణి, నాగమ్మ,ప్ర వీన్య, ఏ. డబ్ల్యూ,డబ్ల్యూ.తదితరులుపాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు కృషి చేయండి

### ఆరోగ్య శాఖ మంత్రిని కలిసి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి



ఎమ్మిగనూరు నీలగిరి వార్త (19 డిసెంబర్)

ఎమ్మిగనూరు ప్రభుత్వం ఆసుపత్రిలో ప్రజల ఆరోగ్య భద్రతలో భాగంగా, ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు కోసం కృషి చేయాలని ఆరోగ్య మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి కలిసి విజ్ఞప్తి చేశారు. అత్యవసర సేవలకు అత్యంత కీలకమైన ట్రామా సెంటర్ నిర్మాణానికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఇది మా నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయుక్తమవుతుంది పేర్కొన్నారు.

## నల్లగుంట్ల అడవి ప్రాంతంలో సుమారు 600 లీటర్ల నాటు సారా భట్టిలపై దాడి



పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 19.

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, నల్లగుంట్ల గ్రామము సమీపంలోని నల్లమల అడవి ప్రాంతంలో పెద్ద దోర్నాల పోలీస్ స్టేషన్ సిబ్బంది, మరియు స్పెషల్ బ్రాంచ్ ఏ.ఎస్.ఐ .గోపాలకృష్ణ, ఆధ్వర్యంలో నాటు సారా బట్టీలపై గురువారం దాడి చేశారు. నల్లమల అడవి ప్రాంతంలో ఉన్న సుమారు600 లీటర్ల నాటు సారా, బెల్లం,ఊ టను, మరియు నాటు సారా పట్టీలను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ బ్రాంచ్ ఏ.ఎస్.ఐ. గోపాలకృష్ణ మాట్లాడుతూ మాకు అందిన సమాచారం మేరకు, నాటు సారా భట్టిలను ధ్వంసం చేశామన్నారు. నాటు సారా కాసిన, అమ్మిన వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు, నాటు, సారా, కాస్తున్నట్టు మాకు సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. కావున మాకు సమాచారము ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలోపోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఈగరాజు దంపతులు



దమ్మాయిగూడ నీలగిరి వార్త ప్రతినిధి జంగిలి శివకుమార్

దమ్మైగూడ మున్సిపల్ ఆర్ జీకే కాలనీలో 81 బ్లాక్ లో ఉండే సాయి కిరణ్ అనే అబ్బాయికి గత నెల యాక్సిడెంట్ అవ్వడంతో వారి కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు లో ఉండడం తెలుసుకొని ఈరోజు ఈగ శ్వేతా రాజు ముదిరాజ్ ఏఎంసి డైరెక్టర్ మరియు టి సుజాత ప్రవీణ్ జాన్ విశ్వనాథ్ భారతి వారి కుటుంబానికి 25 కిలోల బియ్యం మరియు కిరాణా సామాన్ ఇప్పియ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈగ రాజు ముదిరాజ్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఆర్ జె కె కాలనీ మరియు సైదా సులోచన శేఖర్ భాను సకిన పాల్గొన్నారు.

## ఘనంగా అందరి క్రిస్మస్ వేడుకలు

ఎమ్మిగనూరు నీలగిరి వార్త (19 డిసెంబర్)





మూర్తిభవించిన మానవతావాది మల్లెల ఆల్ఫ్రెడ్ ఆధ్వర్యంలో 19వ వార్షికోత్సవ అందరి క్రిస్మస్ వేడుకలు ఎమ్మిగనూరు పట్టణంలోని క్రిస్టియన్ రిఫార్మ్డ్ చర్చ్ నందు ఘనంగాజరిగాయి. వేదికను అలంకరించినటువంటి పెద్దలలో క్రిస్టియన్లు ముస్లింలు హిందువులు అందరూ ఉన్నారు. మల్లెల ఆల్ఫ్రెడ్ ఆయన సతీమణి సునీల ఆల్ఫ్రెడ్ కొడుకులు కోడళ్ళ ఆధ్వర్యంలో 19 వార్షికోత్సవ అందరి క్రిస్మస్ వేడుకలలో భాగంగా ముందుగా కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి తరువాత వృద్ధులకు, వికలాంగులకు, విధవ రాంద్రకు, అనాధలకు వస్త్రాలు పంచడం మరియు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రసంగీకులు మాట్లాడుతూ మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు కులమతాలకు అతీతంగా క్రిస్టియన్లకు ముస్లింలకు హిందువులకు అందరికీ దుస్తులు పంపిణీ చేయడం హర్షనీయమని అన్నారు. ఆయన నేటితో గత 19 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం అందరి క్రిస్మస్ ను ఏర్పాటుచేసి బట్టలు పంచి భోజనాలు ఏర్పాటు చేయడం గొప్ప విషయం అని అన్నారు. మన అనుకున్న వాళ్ళే మనకు రూపాయి కూడా సాయం చేయలేని ఈ రోజుల్లో ప్రతి ఒక్కరికి ఒక అన్నలాగ తమ్ముడిలాగా కొడుకు లాగా బట్టలు పంచి అన్నం పెట్టడం ఆయనకు మాత్రమే సాధ్యం అని అన్నారు. ప్రతి వినాయక చవితికి హిందూ సోదరులకు రస్నా ప్యాకెట్లు వాటర్ ప్యాకెట్లు పంచడం రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం క్రిస్మస్ పండుగకు ముందుగానే అనాథలు వృద్ధులు విధవరాంద్రు వికలాంగులైన హిందువులకు ముస్లింలకు క్రిస్టియన్లకు బట్టలు మరియు భోజనాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. సభలో బోడబండకు చెందిన వికలాంగుడు మాట్లాడుతూ ఆల్ఫ్రెడ్ అన్నగారు తనకు ఆర్థిక సహాయం చేసి అంగడిని పెట్టించడం జరిగిందన్నారు.వికలాంగుల నాయకుడు నాగరాజు మాట్లాడుతూ గతంలో మేము పెన్షన్ పెంపుదలకై చేపట్టిన పాదయాత్రకి ఆల్ఫ్రెడ్ అన్నగారు మద్దతు ఇవ్వడమే కాకుండా మాకు భోజనాలు వాటర్ ప్యాకెట్లు సహాయం చేశాడు అన్నారు.ఇంకా చాలామంది ఆయన చేసిన సహాయాలను సభాముఖంగా గుర్తు చేసుకున్నారు. చివరగా మల్లెల ఆల్ఫ్రెడ్ గారు మాట్లాడుతూ నన్ను నా చిన్నతనంలోనే మా అమ్మగారు క్రమం తప్పకుండా సండే స్కూలుకు పంపించేదని అన్నారు. బైబిల్ ని చదివి అందులోని నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అన్న మాటలు నన్ను ప్రభావితం చేశాయి. అందుకే నాకు చేతనైన దానిలో ఇతరులకు సహాయం చేస్తున్నాను. నేను ప్రారంభించినమొదట్లో 30 మందితో మొదలైన ఈ కార్యక్రమం ఇప్పుడు 300 మంది మార్కుకు చేరిందన్నారు.బీదలకు సహాయం చేసేవాడు యెహోవాకు అప్పిచ్చువాడు అన్నమాటలు నన్ను ఆకర్షించి పేదలకు సహాయం చేసే గుణాన్ని ఇచ్చిందన్నారు. నా భార్య సునీల్ ఆల్ఫ్రెడ్ ఎప్పుడూ కూడా ఇతరులకు సహాయం చేసే నన్ను వెనక్కి లాగేదిగా కాకుండా నాతో పాటు తను కూడా ఇతరులకు సహాయం చేసే కార్యక్రమాల్లో ఇప్పుడు కూడా నాతో వెన్నంటి ఉంది అన్నారు. తను నా జీవిత భాగస్వామిగా దొరకడం నా అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ రవితేజ గారు జమాతే ఇస్లామిక్ అధ్యక్షులు చాంద్ భాషా గారు ఎంపీజే అధ్యక్షులు లాల్కోట్ ఖదీర్ నేషనల్ యాంటీ కరప్షన్ ముల్లా ఇస్మాయిల్ గారు టిడిపి నాయకులు కదిరి కోట ఆదెన్న గారు సింగనేటి నరసన్న బిఎస్ఎన్ఎల్ దేవ ప్రసన్న సాల్మన్ ,భారతమ్మ వికలాంగుల అధ్యక్షులు బీసీ నాగరాజు రామన్న పాల్గొన్నారు.

## భూమి సమస్యలు పరిష్కారం కొరకే రెవిన్యూ సదస్సులు

### దోర్నాల తాసిల్దార్ కిన్నెర శాంతి

పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 19.



మండల కేంద్రమైన పెద్ద దోర్నాల్లోని మేజర్ పంచాయితీ కార్యాలయ ప్రాంగణంలో తాసిల్దార్ కిన్నెర. శాంతి.అధ్యక్షతన గురువారం రెవిన్యూ సదస్సు జరిగింది.ఈ సందర్భంగా తాసిల్దార్ కిన్నెర. శాంతి. మాట్లాడుతూ భూమికి సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే స్థానిక రెవెన్యూ సిబ్బంది ద్వారా 45 రోజుల్లో పరిష్కరించబడతాయని అన్నారు. పలు రైతు ల సమస్యలు అర్జీల ద్వారా స్వీకరించామన్నారు. పెద్ద దోర్నాల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఏరువ.మల్లికార్జున్ రెడ్డి. టి. ఎన్.టి.యు.సి.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు.సుధాకర్ రెడ్డిలు మాట్లాడుతూ పెద్ద దోర్నాల మండలంలోని, దోర్నాల, తిమ్మాపురం గ్రామాలలో రైతులకు ఉన్న భూ సమస్యలను రెవిన్యూ సదస్సుకు వచ్చి అర్జీల ద్వారా విన్నవించుకోవాలని రైతులను కోరారు. గ్రామాల్లో ఉన్న భూ సమస్యలను గురించి రెవెన్యూ అధికారుల వద్దకు రైతులు వచ్చినప్పుడు, అధికారులు అలసత్వం వహించకుండా సమస్యలను తెలపాలని రైతులకు సూచనలు ఇచ్చారు. రైతుల సమస్యలను తీర్చడం కోసమే, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరగాల్సిన అవసరం లేకుండా ప్రత్యేకంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని, వాటిని ప్రజలందరూ సద్వినియోగం పరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కిన్నెర. శాంతి, మండల టిడిపి అధ్యక్షుడు ఏరువ. మల్లికార్జున్ రెడ్డి, బట్టు. సుధాకర్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ సాలమ్మ, సర్వేర్లు, వీఆర్వోలు, రెవిన్యూ శాఖ అధికారులు, తెలుగుదేశం, బిజెపి, జనసేన, పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నవాబుపేట్ మండల ఆర్ఎంఎం ప్రథమ చికిత్స సెంటర్లపై తనిఖీలు

### రెండు ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు సీజ్

### మరో రెండు క్లినిక్ లకు హెచ్చరిక

### - నవాబుపేట్ మండల వైద్యాధికారి డాక్టర్ రోహిత్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి





వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల కేంద్రంలోని ప్రథమ చికిత్స సెంటర్లపై జిల్లా వైద్యాధికారి( డి ఎం హెచ్ ఓ ) ఆదేశాల మేరకు నవాబు పేట్ మండల వైద్య అధికారి డాక్టర్ రోహిత్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవాబుపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రోహిత్ మాట్లాడుతూ... డి ఎం హెచ్ ఓ ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని, పరిధిలోని ఆస్పత్రిలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. నవాబుపేట్ మండల కేంద్రంలోని మూడు ఆసుపత్రిను తనిఖీ చేయగా అందులో రుక్మిణి ఒకటి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ గా గుర్తించడం జరిగిందన్నారు. ఫస్ట్ ఎయిడ్ సెంటర్లో చేయవలసిన చికిత్స కాకుండా ఒక ఎంబిబిఎస్ డాక్టర్ చేయవలసిన చికిత్స చేయడం ద్వారా రుక్మిణి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ను సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా గ్లూకోజ్ లు రోగులకు ఎక్కించడం, చిన్నపిల్లలకు సైతం చికిత్స అందించడం ఫస్ట్ ఎయిడ్ సెంటర్లో అనుమతులు లేకుండా చేయడం సరే అది కాదని హెచ్చరించడం జరిగిందన్నారు. ఇష్టానుసారంగా గ్లూకోజ్ లు ఎక్కించడం సరి అయింది కాదన్నారు. తనిఖీ సమయంలో వ్యాధిగ్రస్తులకు టాబ్లెట్లు ఇవ్వడానికి కూడా ఫార్మసిస్టు లేకపోవడం ఆర్.ఎం.పి అన్ని చేయడం ద్వారా సీజ్ చేయడం జరిగిందన్నారు. అలాగే మండల పరిధిలోని ఫుల్ మామిడి గ్రామంలో సుమారు గత ఐదు సంవత్సరాల నుండి ఓ సెటరులో ప్రథమ చికిత్స అందిస్తున్న కుమార్ అనే వ్యక్తి వైద్యం పేరుతో వైద్యం చేస్తుండగా తనిఖీలు అతను పేక్ ఆర్ఎంపీగా గుర్తించి సీజ్ చేయడం జరిగిందన్నారు. కుమార్ అనే వ్యక్తిని వైద్యానికి సంబంధించిన సర్టిఫికెట్ చూపించమని వివరణ అడగగా ఎలాంటి సర్టిఫికెట్ లేవని తెలపడంతో ఫేక్ ఆర్ఎంపీ తేలడంతో ఆ సెంటర్ లో అతనికి పర్మిషన్ లేకుండా నే వైద్యానికి కావలసిన మెడిసిన్ అందులో ఉండటం ద్వారా సీజ్ చేయడం జరిగిందన్నారు. నవాబుపేట్ మండల కేంద్రంలోని మరో రెండు ఆసుపత్రులకు హెచ్చరిక చేయడం జరిగిందన్నారు. సర్టిఫికెట్ ఒకరి పేరు మీద ఉంటే మరొకరు వైద్యం అందించడం సరైనది కాదని హెచ్చరించడం జరిగిందన్నారు. వైద్యానికి చేయడానికి కావలసిన సర్టిఫికెట్ ఎవరి పేరు మీద ఉంటే వాళ్లే చేయాలని తెలపడం జరిగిందన్నారు. ఎటువంటి సర్టిఫికెట్ లేని వ్యక్తి వైద్యం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఆకస్మిక తనిఖీలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సోషల్ వెల్ఫేర్ బాలుర వసతి గృహాన్ని కలిగి చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి





వికారాబాద్ జిల్లా మున్సిపల్ పరిధిలో గల తెలంగాణ ఎస్సీ సోషల్ వెల్ఫేర్ బాలుర వసతి గృహంలు 1, %××%, బిసి వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.గురువారము వసతి గృహాలను ఆకస్మిక తనిఖి చేసి మాట్లాడుతూ హాస్టల్స్ లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విదంగా పర్యవేక్షణ చేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశించారు.వంటగదిలో గల బియ్యం, పప్పులను, కూరగాయలు, పరిసరాలను పరిశీలించారు. ప్రతి రోజు కొత్త మెనూ ప్రకారం వండాలన్నారు, ప్రతి రోజు టిఫిన్, భోజనం ఎలా పెడుతున్నారని విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార విషయంలో శుచి, శుభ్రత పాటించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.బాత్ రూమ్ లు. టై లెట్స్ ను పరిశీలించి ,పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా పర్యవేక్షణ చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు.చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వసతి గృహాలలో ఫ్యాన్ లు, లైట్స్ , మేజర్ ,మైనర్ రిపేర్ పనులు ఎంత వరకు పూర్తి చేసారని వార్డేన్లను అడిగి తెలుసుకున్నారు. అన్ని పనులు పూర్తి చేసి రిపేర్ కు ముందు పొటోలు, తర్వాత పొటోలు పంపించాలని తెలిపారు. విద్యార్థులు చదువుతున్న క్లాస్ రూమ్ కి వెళ్లి చదువుతున్న తీరును పరిశీలించారు. 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు అందరు బాగా చదివి పరీక్షలో ఉతీర్ణత సాదించాలన్నారు.

ఈ తనిఖి కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృధి అధికారి మల్లేశం, సుక్రవర్దన్ రెడ్డి వార్డెన్లు రత్నం, రవీందర్, తదితరులు ఉన్నారు.

# వర్గీకరణ అమలు కోసం ఏర్పాటైనటువంటి ఏకేసభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ జస్టిస్ సమీర్ అత్తర్‌కి వినతి పత్రం



**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్:**
హనుమకొండ జిల్లాలో గురువారం రోజున షెడ్యూల్ కులాల వర్గీకరణ కోసం తెలంగాణ ప్రభుత్వం ఈకసభ్య కమిషన్ వేయడం జరిగింది కమిషన్కు చైర్మన్ డాక్టర్ జస్టిస్ సమీర్ అత్తర్ గారిని నియమించినారు ఆగస్టు ఒకటో తేదీన ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు ఆరుగురు జడ్జీలతోని ఏ రాష్ట్రం వారు ఆ రాష్ట్రానికి షెడ్యూల్ కులాల వర్గీకర అమలు చేసుకోవచ్చని తీర్పు ఇవ్వడం జరిగింది సుప్రీం కోర్టు తీర్పించిన ఆగస్టు ఒకటో తేదీ నాడు ఆ నేపథ్యంలో అదే రోజు అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అన్ని రాష్ట్రాల కంటే మన తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిగా వర్గీకరణ చేస్తానని మాట్లాడడం జరిగింది అందులో భాగంగా ఈరోజు ఏక సభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ జస్టిస్ సమీర్ అత్తర్ గారు వరంగల్ ఉమ్మడి జిల్లా కు హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఉప కులాల వారి వారి అభ్యంతరాలను వినతి పత్రం ద్వారా స్వీకరించడం జరిగింది అందులో భాగంగా ఎమ్మార్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు వెళ్లి ఏక సభ్య కమిషన్ కమిషన్ చైర్మన్ డాక్టర్ జస్టిస్ సమీర్ అత్తర్ గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ సీనియర్ నాయకులు రేణిగుంట్ల బిక్షపతి నాగిల్ల చందర్ వాహనందుల సురేష్ మాదుగుల ప్రభుదాస్ గోదాస్ ప్రవీణ్ తాళ్లపల్లి ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా దిష్టిబొమ్మ దహనం



**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి**
నిన్న జరిగిన పార్లమెంట్ సమావేశంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పొగడడం ఫ్యాషన్ అయిపోయిందని అంబేద్కర్ పేరు బదులు హిందూ దేవుళ్లను స్మరిస్తే స్వర్గానికి పోతారని రాజ్యసభలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ హేళన చేస్తూ అవమాన కరంగా మాట్లాడిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తీరును వ్యతిరేకిస్తూ ఈరోజు మల్కాజిగిరి లోని ఆనంద్ బాగ చౌరస్తాలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ అమిత్ షా దిష్టిబొమ్మ ను దహనం చేయడం జరిగింది ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని తీసివేయాలని కులాల మధ్య రిజర్వేషన్ చిచ్చు పెట్టాలని ఈ మనువాద బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని దళిత సంఘాల నాయకులు పేర్కొనడం జరిగింది ఈ కార్యక్రమంలో రావుల అంజయ్య. గంగాధరి కృష్ణ. పి.ఎస్ శ్రీనివాస్. ఈ గణేష్. ఉపేందర్. నీలం సతీష్. లక్ష్మీ ఆనంద్. కవిత. బైరు అనిల్. జంగిలి శివకుమార్, ఎలిమెలి ప్రశాంత్, జి నరేష్ ఎం సురేష్. చరణ్ గిరి. గోపీనాథ్.మేకల నర్సింగ్ రావు. మల్లేష్. నర్సింగ్ రావు. బాల్రాజ్. భరత్ కుమార్. వెంకటేష్. పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్ష రేసులో కంటెస్టెడ్ ఎంఎల్ఏ

- 2008 నుండి నేటి వరకు బిజెపిలోనే కొనసాగింపు
- గత నలుగురి కంటెస్టెడ్ ఎమ్మెల్యేల కంటే అధికంగా సాధించిన ఓట్లు -

దళిత వ్యక్తికి బిజెపి జిల్లా అధ్యక్ష పదవీ బాధ్యతలు ఇవ్వాలి

- కంటెస్టెడ్ ఎంఎల్ఏ పెద్దింటి నవీన్ కుమార్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్ష రేసులో చాంతాడంతమంది పోటీ పడుతున్నారు. బిజెపిని వీడకుండా పార్టీ బలోపేతానికి కృషిచేసిన వ్యక్తికి మొదటి ప్రాధాన్యత లభించాలని ఆశావహుల అభిప్రాయం. గురువారం వికారాబాద్ మండల పరిధిలో గల బురాన్ పల్లి గ్రామానికి చెందిన వికారాబాద్ అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యేగా పోటీ చేసిన పెద్దింటి నవీన్. మాట్లాడుతూ .2008 నుండి బిజెపి ప్రాథమిక సభ్యత్వము తీసుకున్నప్పటి నుండి నేటి వరకు పార్టీలోనే కొనసాగుతున్నానని అన్నారు 2008 9 ఎన్నికల ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహించానని స్పష్టం చేశారు పార్టీ జెండా మోస్తూ కార్యకర్తలను చైతన్యవంతం చేశానని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఎస్సీ సామాజిక కార్యకర్తలను బిజెపి వైపు మొగ్గు చూపే విధంగా గట్టిగా కృషి చేశానని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు మండలాలలో ఎస్సీ మోర్చా కమిటీలు వేసి కార్యకర్తలను చైతన్యవంతం చేశానని ఆయన వెల్లడించారు ఇతర పార్టీల నుండి వలస వచ్చిన వారికి బిజెపి జిల్లా అధ్యక్షునిగా అవకాశం కల్పించ రాదని సూచించారు జిల్లా అధ్యక్ష పదవిని ఇప్పటివరకు దళిత వ్యక్తి నిర్వహించలేదని ఆయన తెలిపారు అసెంబ్లీ ఎన్నికల్లో గతంలో నలుగురు వ్యక్తులు పోటీ చేసిన దానికంటే అత్యధికంగా 7132 ఓట్లు సాధించానని ధీమా వ్యక్తం చేశారు దళిత వ్యక్తినైనా పెద్దింటి నవీన్ కుమార్ కు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్ష పదవి అప్పగిస్తే ఎస్సీలను మరింత చేరువ చేస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు.

# డివిజన్ లో పర్యటించిన కార్పొరేటర్ కళ్లెం



**హయత్ నగర్ నీలగిరి వార్త (డిసెంబర్ 19):**
హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గురువారం కాలనీ వాసుల విజ్ఞప్తి మెరకు డివిజన్ లోని డిఫెన్స్ కాలనీ, మిదాని కాలనీ, మహా గాయత్రీ నగర్ ,పలు కాలనీలో అధికారులతో కలిసి పర్యటించి, కాలనీలో ఉన్నటువంటి రోడ్ల పరిస్థితిని వారికీ వివరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ లోని పలు కాలనీలో సీసీ రోడ్ల సదుపాయం లేకపోవడం తో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే డివిజన్ లోని పలు కాలనీలో సిసి రోడ్ల నిర్మాణానికి లెవెల్స్ పరిశీలించి, ఎస్టిమేషన్స్ రూపొందించి, నిధులు మంజూరు అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు వారు తెలపడం జరిగింది. ఈ పరిశీలనలో ఏఈ హేము నాయక్ ,వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్ , తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు వెంటనే నమోదు చేయాలి

**హెూంశాఖ మంత్రిత్వ శాఖకు వెంటనే రాజీనామా చేయాలి**

**భీమదేవరపల్లి మండలం నీలగిరి వార్త న్యూస్:**
హనుమకొండ జిల్లా తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఈరోజు ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద గురు వారం రోజుననిరసన కార్యక్రమముతో పాటు కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. భీమదేవరపల్లి మండల కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ ,బహుజన నాయ కులు ,జేఏసీ నాయకులు ,కుల సంఘాలు, దళిత బహుజన సంఘాల నాయకులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని వారి యొక్క సందేహాలు ఆలోచనలు ఇవ్వడం జరిగింది. భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారిని పార్లమెంటులో అమిత్ షా అంబేద్కర్ అంబేద్కర్ అని పలుమార్లు సంబోధిస్తూ కించపరిచే విధంగా మాట్లాడడం జరిగింది దీనికి ఈ కార్యక్రమానికి నిరసనగా అంబేద్కర్ కూడలి వద్ద పెద్ద ఎత్తున కార్యక్రమం చేయడం జరిగింది. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ అంబేద్కర్ అనే బదులు ఏదో ఒక దేవుడిని స్మరించుకుంటే స్వర్గ లోకం దొరుకుతుందని ఎగతాళి చేసి పార్లమెంట్లో అవహేళనగా మాట్లాడిన అమిత్ షా పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేస్తూ కేంద్ర మంత్రి పదవి నుండి తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు ఇటువంటివి ఏ పార్టీ వారైనా మాట్లాడితే అంబేద్కర్ గురుంచి అగౌరవంగా హేళనగా మాట్లాడితే ఊరుకునేది లేదని తెలంగాణ అంబేద్కర్ సంఘం డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ ఎల్తూరు ప్రేమ్ రాజ్, హుస్నాబాద్ జెఎసి చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, భీమదేవరపల్లి జేఏసీ చైర్మన్ డేగల సారయ్య, ప్రొఫెసర్ వీరన్న నాయక్ , తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ , తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, రాష్ట్ర కార్యదర్శిలు తోందూరి ఎల్లన్న బహుజన్,కండె సుధాకర్, మాడుగుల అశోక్, మాడుగుల ఈశ్వరయ్య, రేణిగుంట్ల బిక్షపతి, అంబాల చక్రపాణి, నియోజకవర్గ అధ్యక్షులు



చింతకింది శంకర్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జేరుపోతుల అంజయ్య,తాడురి చిరంజీవి కాంగ్రెస్ నాయకురాలు చిదురాల స్వరూప, శారద చంద్రకళ ,తాళ్లపల్లి మధుకర్, కొమ్ముల నగేష్ ,కొమ్ముల రవీందర్ ,అంబాల చక్రపాణి వేముల జగదీష్ ,మాడుగుల సంపత్ ,ఎర్ర కార్తీక్, కొయ్యడ రమేష్,పచ్చునూరి కరుణాకర్, గడిపే ప్రసాద్, గడిపే రాజు , మంచాల వెంకట స్వామి, పుల్ల రామ్ కుమార్ ,ఎడ్ల సుధాకర్ పాల్గొన్నారు.

# అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి పూటకొక పార్టీ మారినట్టు కాదు

**. ఈ రాష్టంలో ఎవరైనాఎక్కడి నుంచైనా పోటీ చేసే స్వేచ్ఛ ఉంది..**

**. విద్యార్థి దశ నుండి మంత్రిదాకా అధికారం ఉన్నా లేకున్నా ఒకే పార్టీలో ఉన్న వ్యక్తి పొన్నం ప్రభాకర్ గౌడ్**

**. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్**

**ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్త ప్రతినిధి**

మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ మాట్లాడుతూ అవినీతిని కప్పిపుచ్చుకోవడం కోసం పూటకో పార్టీ మారే వ్యక్తి గంగుల కమలాకర్ పొన్నం ప్రభాకర్ గౌడ్ ను విమర్శించే అంత స్థాయి కాదని అన్నారు. విద్యార్థి నాయకునిగా మొదలైనటు వంటి రాజకీయ ప్రస్తావన ఓ పార్టీని నమ్ముకుని అం చలంచెలుగా ఎదుగుతూ కరీంనగర్ ప్రజల ఆశీర్వా దంతో పార్లమెంట్ సభ్యుడుగా గెలుపొందారని తెలం గాణ రాష్ట్ర ఉద్యమంలో అధికార పార్టీలో ఉన్నా కూడా అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిని సైతం లెక్కచేయకుండా ఆంధ్ర పెత్తందారుల చేతిలో పార్లమెంట్ లో పెప్పర్ స్ప్రే దాడులకు గురై ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ వచ్చుడో సచ్చుడో అనే నినాదంతో పార్లమెంట్లో గళం విప్పి అధిష్టానొప్పించి స్వరాష్ట్ర తెలంగాణ రావడంలో కృషి చేసిన వ్యక్తి పొన్నం ప్రభాకర్ గౌడ్ అని అన్నారు



పొన్నం ప్రభాకర్ గౌడ్ హుస్నాబాద్ ప్రజల కోరిక మేరకు హుస్నాబాద్ నియోజకవర్గ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడి 19000 ఓట్ల మెజార్టీతో గెలుపొంది నేడు హుస్నాబాద్ ప్రజలు ఆశీర్వదించి మంత్రి చేశారని రాష్ట్రం లోనే హుస్నాబాద్ సస్య శ్యామలం చేయడం కోసం కంకణం కట్టుకున్నారని గత ప్రభుత్వంలో ఉన్నటు వంటి పెండింగ్ పనులను సంవత్సర కాలంలోనే నిధులు మంజూరు చేసిన వ్యక్తి పొన్నం ప్రభాకర్ గౌడ్ అని అన్నారు. బీసీ నాయకుడు మంత్రి పదవిలో ఉండడం బి ఆర్ ఎస్ వెలమ దొరలకు ఇష్టం లేక బీసీ నాయకులతోనే విమర్శలు చేయించడం సరికాదని అభివృద్ధి లక్ష్యంగా దూసుకుపోతున్నటువంటి రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లాంటి వ్యక్తిని పట్టుకొని విమర్శించడం సరికాదని ఇంకోసారి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను విమర్శించినట్లయితే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు. అక్రమంగా సంపాదించినటువంటి సొమ్మును కాపాడుకోవడం కోసం పూటకో పార్టీ మారి గతంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని గ్రానైట్ కోరీలలో నచ్చిన విధంగా పర్మిషన్లు తీసుకొని ప్రభుత్వానికి చెల్లించే ఆదాయాన్ని కట్టిన ట్టువంటి వ్యక్తి కమలాకర్ అని మరోసారి రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను విమర్శించినట్లయితే హుస్నాబాద్ ప్రజలే బుద్ధి చెప్పే రోజులు వస్తాయని పద్ధతి మానుకొని రాష్ట్రానికి ప్రజలకు కావలసిన వాటిలో సూచనలు ఇస్తే బాగుంటుందన్నారు.

# ప్రపంచ గర్వించదగ్గ మేధావి అంబేద్కర్

**అమిత్ షా క్షమాపణలు చెప్పాలి**

**అంబేద్కర్ పై అమిత్ షా వాఖ్యలు వెనక్కితీసుకోవాలి**

**ఎలిమేల ప్రశాంత్ , దళిత జర్నలిస్టుల మల్కాజిగిరి**

**మల్కాజిగిరి నీలగిరి వార్త ప్రతినిధి**



మల్కాజిగిరి నియోజవర్గం దళిత జర్నలిస్ట్ ఎలిమెల ప్రశాంత్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలని దళిత జర్నలిస్టుల డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రశాంత్ మాట్లాడుతూ... అంబేద్కర్, అంబేద్కర్ అంటూ పదే పదే అనడం ఇప్పుడు ఓ ఫ్యాషన్‌గా మారింది...దీనికి బదులుగా దేవుడిని ఇన్నిసార్లు స్మరిస్తే.. స్వర్గానికి వెళ్లొచ్చని సాక్షాత్తు పార్లమెంట్‌లో అమిత్ షా అనడం బాధాకరమన్నారు. దేశంలోనే ఉన్నతమైన పదవుల్లో ఉండి అంబేద్కర్ ను అవమానించడం సరికాదన్నారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ ను అవమానించే హక్కు నీకు లేదని, అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే ఈరోజు పార్లమెంట్లో ఉన్నతమైన పదవి అనుభవిస్తున్నావని తెలిపారు. ఆ మహానుభావులు పెట్టిన బిక్షాన్ని మర్చిపోయి నోటికొచ్చినట్లు మాట్లాడటం సబాబు కాదన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను కించపరిచి మాట్లాడినందుకు అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశంలో దళితుల సంఘాలు ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# రైతు ఏడ్చిన రాజ్యం, ఎద్దు ఏడ్చిన ఏవుసం బాగు పడినట్లు చరిత్రలో లేదు

**రాష్టంలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయం**

**కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రోడ్లు అద్వానం**

**పార్లమెంట్ లో రాహుల్ రౌడీయిజం**

**రైతు ఏడ్చినా రాజ్యం, ఎద్దు ఏడ్చిన ఎవుసం బాగుపడ్డట్లు చరిత్రలో లేదు**

**మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పేట్**

వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఘనవిజయం సాధించడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం అన్నారు. గురువారం మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం వికారాబాద్ జిల్లా చేవెళ్ల నియోజకవర్గం లోని నవాబ్ పేట్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడం దుర్మార్గమైన విషయమని అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రోడ్లన్నీ అధ్వానంగా మారాయని, గుంతల మయంగా మారిన రోడ్లను వెంటనే బాగు చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు, 66 హామీలు ఇచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి, మంత్రులు పనిగట్టుకొని గత ప్రభుత్వాన్ని తిట్టడంతో పాటు, ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. రాయలసీమ సంస్కృతిని తెలంగాణ రాష్ట్రంలో పరిచయం చేయడం తగదని హెచ్చరించారు. పార్లమెంటులో రాహుల్ గాంధీ రౌడీ చేయడం చూసి దేశ ప్రజలు కాంగ్రెస్ నాయకులను చీదరించుకుంటున్నారని అన్నారు. దేవుళ్ళ మీద ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒట్లను మర్చిపోయారని అన్నారు. రైతులకు బీడీలు వేసి పరిపాలన చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన ఏవుసం బాగుపడ్డట్లు చరిత్రలో లేదని అన్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గ్రహించాలని అన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉచిత బియ్యాన్ని అందించిన ఘనత బిజెపి ప్రభుత్వానికి దక్కుతుందని, కరోనా సమయంలో దేశ ప్రజలను అన్ని విధాలుగా ఆదుకున్న ప్రభుత్వం మోడీ ప్రభుత్వం అని అన్నారు. బిజెపి పార్టీ సభ్యత్వం బ్రహ్మాండంగా కొనసాగుతుందని, ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి మాకు బిజెపి పార్టీ సభ్యత్వం కావాలని కోరుకుంటున్నారని అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం లో ఇప్పటికే 40 వేల సభ్యత్వం అయ్యిందని, త్వరలో పెద్ద మొత్తంలో బిజెపి పార్టీ సభ్యత్వం చేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సారా జగన్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గాలయ్య, మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి, ఎల్లకొండ మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చంద్రకాంత్, చేవెళ్ల అసెంబ్లీ కో కన్వీనర్ రమేష్, బిజెపి పార్టీ నాయకులు మల్లేష్, నర్సింలు, పద్మారావు, అర్జున్, మహేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం గర్వించదగ్గ మేధావి అంబేద్కర్

**అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలి**

**అంబేద్కర్ పై అమిత్ షా వాఖ్యలు వెనక్కి తీసుకోవాలి**

**నవాబుపేట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నవాబ్ పెట్ మండల యూత్ అధ్యక్షుడు తలారి శేఖర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్, అంబేద్కర్ అంటూ పదే పదే అనడం ఇప్పుడు ఓ ఫ్యాషన్‌గా మారింది...దీనికి బదులుగా దేవుడిని ఇన్నిసార్లు స్మరిస్తే.. స్వర్గానికి వెళ్లొచ్చని సాక్షాత్తు పార్లమెంట్ లో అమిత్ షా అనడం బాధాకరమన్నారు. దేశంలోనే ఉన్నతమైన పదవుల్లో ఉండి అంబేద్కర్ ను అవమానించడం సరికాదన్నారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ ను అవమానించే హక్కు నీకు లేదని, అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వలనే ఈరోజు పార్లమెంట్లో ఉన్నతమైన పదవి అనుభవి స్తున్నావని తెలిపారు. ఆ మహానుభావులు పెట్టిన బిక్షాను మర్చిపోయి నోటికొచ్చి నట్లు మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను కించ పరిచి మాట్లాడినందుకు అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశంలో అందరంఏకమైపెద్దఎత్తునఆందోళనచేస్తామని హెచ్చరించారు.

# రైతు ఏడ్చిన రాజ్యం, ఎద్దు ఏడ్చిన ఏవుసం బాగు పడినట్లు చరిత్రలో లేదు

**రాష్టంలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయం**

**కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రోడ్లు అద్వానం**

**పార్లమెంట్ లో రాహుల్ రౌడీయిజం**

**మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పేట్**

వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఘనవిజయం సాధించడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం అన్నారు. గురువారం మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం వికారాబాద్ జిల్లా చేవెళ్ల నియోజకవర్గం లోని నవాబ్ పేట్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడం దుర్మార్గమైన విషయమని అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రోడ్లన్నీ అధ్వానంగా మారాయని, గుంతల మయంగా మారిన రోడ్లను వెంటనే బాగు చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు, 66 హామీలు ఇచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి, మంత్రులు పనిగట్టుకొని గత ప్రభుత్వాన్ని తిట్టడంతో పాటు, ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తున్నారని అన్నారు. రాయలసీమ సంస్కృతిని తెలంగాణ రాష్ట్రంలో పరిచయం చేయడం తగదని హెచ్చరించారు. పార్లమెంటులో రాహుల్ గాంధీ రౌడీ చేయడం చూసి దేశ ప్రజలు కాంగ్రెస్ నాయకులను చీదరించుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉచిత బియ్యాన్ని అందించిన ఘనత బిజెపి ప్రభుత్వానికి దక్కుతుందని, కరోనా సమయంలో దేశ ప్రజలను అన్ని విధాలుగా ఆదుకున్న ప్రభుత్వం మోడీ ప్రభుత్వం అని అన్నారు. బిజెపి పార్టీ సభ్యత్వం బ్రహ్మాండంగా కొనసాగుతుందని, ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి మాకు బిజెపి పార్టీ సభ్యత్వం కావాలని కోరుకుంటున్నారని అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం లో ఇప్పటికే 40 వేల సభ్యత్వం అయ్యిందని, త్వరలో పెద్ద మొత్తంలో బిజెపి పార్టీ సభ్యత్వం చేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్





రెడ్డి, జిల్లా కార్యదర్శి సారా జగన్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గాలయ్య, మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి, ఎల్లకొండ మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చంద్ర కాంత్, చేవెళ్ల అసెంబ్లీ కో కన్వీనర్ రమేష్, బిజెపి పార్టీ నాయకులు మల్లేష్, నర్సింలు, పద్మారావు, అర్జున్, మహేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మరింత నైపుణ్యం సాధించవచ్చు

**కొండ విజయ్ కుమార్**

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



విద్యార్థులు క్రీడలతో మరింత నైపుణ్యం సాదించవచ్చునని హెూప్ ఫౌండేషన్ ఛైర్మెన్ కొండ విజయ్ కుమార్ తెలిపారు. ఆక్స్ ఫర్డ్ స్కూల్ లింగంపల్లి శాఖ 26 వ క్రీడా దినోత్సవం చందానగర్ పిజెఆర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంకు ముఖ్య అతిదిగా హజరైన కొండ విజయ్ మాట్లాడుతూ పాఠశాలలు తమ విద్యార్థులకు క్రీడా సదుపాయాలు కల్పించాలని, తద్వారా విద్యార్థులు క్రీడల్లో మరింత రాణించే అవకాశం ఉన్నదని తెలియచేశారు. ఆక్స్ ఫర్డ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో పోటీలు ఆయా క్రీడల్లో రాణించారు. విజేతలకు బహుమతుల ప్రధానంతో పాటు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల రీజినల్ ఇంచార్జ్ ఆరోగ్య రెడ్డి, ప్రిన్సిపాల్ మాలిన్ బీ, ప్రశాంతి, నస్రీన్, స్వాతి, మేరీ తో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఓ బహుజనుడా మనకు రాజ్యాధికారం రాదా...



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

అనే ఆలోచన కలిగిస్తూ... వ్యాసరచన పోటీని నిర్వహించడం జరుగుతుంది, దీనికి సంబంధించిన పోస్టర్ ను బీసీ ఐక్యవేదిక వ్యవస్థాపకులు...బేరి రామచంద్రయ్య యాదవ్ గారు సెంట్రల్ యూనివర్సిటీ విద్యాలయంలో.... ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో... యాదవ రాజ్యాధికార సాధన సమితి వ్యవస్థాపకులు బడుగుల నాగార్జున యాదవ్, ఓబీసీ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులుకిరణ్ , సెంట్రల్ యూనివర్సిటీ బీసీ సంఘం అధ్యక్షులు... శివ ముదిరాజ్ , కుమార్ యాదవ్ పాల్గొనడం జరిగింది.

## అదనపుగా రెండు బస్సులను నడపాలని వినతి పత్రం అందించిన టిఆర్ఎస్ శ్రీనివాస్



దమ్మాయిగూడ నీలగిరి వార్త ప్రతినిధి జంగిలి శివకుమార్

%ట=ా% శ్రీనివాసు తెలంగాణ ఉద్యమకారుడు ఆధ్వర్యంలో కుషాయిగూడ డిపో మేనేజర్ మహేష్ కుమార్ కలిసి 2%దీఎఖ% అహ్మద్ గూడ డబుల్ బెడ్రూమ్‌లి రూట్ లో బస్సుల సంఖ్య పెంచాలని వినతిపత్రం అందజేయడం జరిగింది దీనికి సానుకూలంగా స్పందించిన మేనేజరు సోమవారం నుండి అదనంగా రెండు బస్సులు నలపాలని డిపో సిఐ ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫేస్ 2 అధ్యక్షుడు శ్రీహరి , షేక్, సాయి, అశోక్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్డును వెంటనే పూర్తి చేయాలి



నీలగిరి వార్త, సూర్యాపేట:-

17వ వార్డు అంబేద్కర్ నగర్ లోని వ్యవసాయ మార్కెట్ ప్రధాన గేటు ఎదురుగా ఉన్న వీధిలో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి 14 నెలలు గడుస్తున్న నేటికీ నిర్మాణం చేపట్టలేదని వెంటనే సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి) జిల్లా అధ్యక్షులు అర్వపల్లి లింగయ్య, జిల్లా సహాయ కార్యదర్శి శిరం శెట్టి రామారావు డిమాండ్ చేశారు.గురువారం 17వ వార్డు అంబేద్కర్ నగర్ లో అసంపూర్తిగా నిర్మించిన సీసీ రోడ్డు నిర్మాణాన్ని సిపిఎం పార్టీ, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి), తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. అనంతరం రోడ్డును వెంటనే నిర్మించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 అక్టోబర్ 9వ తేదీన అప్పటి జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి చేతుల మీదుగా 17 వార్డు అంబేద్కర్ నగర్ లో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారని అన్నారు. శంకుస్థాపన చేసి 14 నెలలు కావస్తున్న నేటికీ రోడ్డు నిర్మాణం పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు నెలల క్రితం కంకర వేసి చేతులు దులుపుకున్నారని దీంతో వేసిన కంకరపై ప్రజలు నడవలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రోడ్డుపై నిత్యం నడిచే పాదాచారులకు కంకర గుచ్చుకొని ఇబ్బంది పడుతున్నారని అన్నారు. సీసీ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే మున్సిపల్ అధికారులు చర్య తీసుకొని అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్ల నిర్మాణాన్ని పూర్తిచేయాలని లేని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ టూ టౌన్ కార్యదర్శి పిండిగా నాగమణి, శాఖ కార్యదర్శి శిరం శెట్టి శ్రీనివాస్, వార్డు ప్రజలు యాకూబ్, పద్మ, రూప, మంగ, రాము, ఇమామ్, పాష, విజయ, జనార్ధన్, పూలబాయి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ కుట్రలు సాగవు

**కేటీఆర్ పై అన్యాయంగా కేసులు నమోదు**

**ప్రతిపక్షాల గొంతను అణిచేందుకు ప్రయత్నం**

**అసెంబ్లీ వేదికగా కేటీఆర్ చేసిన సవాల్ కు పారిపోయిన సీఎం**

**చర్చ పెడితే నిజాలు ప్రజలకు తెలుస్తాయని కాంగ్రెస్ కు భయం**

**కాంగ్రెస్ సర్కార్ నిరంకుశత్వంపై పోరాటం చేస్తాం**

**భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజం**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తుందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ మండిపడ్డారు. కేటీఆర్ పై అక్రమంగా కేసులను బనాయిస్తున్నారన్నారని మండిపడ్డారు. ఫార్ములా ఈ కార్ రేసుతో హైదరాబాద్ ఇమేజ్ ను పెంచారన్నారు. కానీ కాంగ్రెస్ సర్కార్ దాన్నీ జీర్ణించుకోలేక లేనిపోనివి సృష్టించి బద్నాం చేసే కుట్రలకు పాల్పడుతుందన్నారు. అసెంబ్లీ వేదికగా కేటీఆర్ సవాల్ విసిరారని, కానీ కాంగ్రెస్ బయపడి చర్చ పెట్టకుండా పారిపోయిందన్నారు. అసెంబ్లీలో చర్చ పెడితే ప్రజలకు అన్ని విషయాలు తెలుస్తాయన్నారు. ఎక్కడ నిజాలు ప్రజలకు తెలిసిపోయి కాంగ్రెస్ కుట్రలు బయటపడతాయని, అందుకే చర్చ పెట్టకుండా తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్ పై అన్యాయంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయించారని, ఇది ముమ్మాటికి కుట్రపూరితమేనని విమర్శించారు. ఓఆర్ఆర్ పై సిట్ విచారణ అంటూ సీఎం ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఔటర్ టెండర్ ల విషయంలో అవకతవకలు జరగలేదని, చట్ట ప్రకారంగా గత ప్రభుత్వం ముందుకు వెళ్లినట్లుగా తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. కాంగ్రెస్ నిరంకుశ పాలనపై పోరాడేందుకు భారాస శ్రేణులు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు తరిమి తరిమి కొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. రానుంది భారాస సర్కార్ అని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

## నాపై తప్పుడు రాతలు రాసిన వారిపై కఠిన చర్యలు తీసు కుంటాం, పరువు నష్ట దావా వేస్తా

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



నా పై కక్ష్యపురితంగా అసత్యపు వార్త కథనాలు ప్రచురించి రాజకీయ పబ్బం గడుపుకునే వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాను అని పి ఏ సి ఛైర్మన్ గాంధీ తెలియచేసారు. మీరు ఆరోపించినట్టు నిరూపిస్తే ఆ 30 ఎకరాల భూమిని మీకు గాని మీ పత్రిక సంస్థ కు గాని తిరిగి ఇవ్వడానికి నేను సిద్ధం

అసత్య వార్త కథనాలు రాసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, పరువు నష్టం దావా కేసు వేస్తామని పిఏ సి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలియచేసారు.

సీలింగ్ భూములు సమర్పయామి అంటూ ఓ గులామీ పత్రిక.. మాపై లేనిపోని అవాస్తవాలు.. అర్ధ సత్యాలు, అసత్యాలతో కూడిన ఓ కథనాన్ని వడ్డి వార్చింది. మాకు పత్రికలు, అన్నా మీడియా అన్నా గౌరవం ఉంది. కానీ కొందరు కావాలనే రాజకీయ లబ్ది కోసం మాపై బురదచల్లేందుకు ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగానే గురువారం ఓ పత్రికలో వచ్చిన కథనం పూర్తిగా అసత్యం, అవాస్తవాలు అని వీటిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని పి ఏ సి ఛైర్మన్ గాంధీ తెలియచేసారు. .

ఈ సందర్భంగా పి ఏ సి ఛైర్మన్ గాంధీ మాట్లాడుతూ నను రాజకీయంగా ఎదురుకోలేక నా పరవుకు భంగం కల్పించేలా అసత్య వార్తలు ప్రచురించిన వారి పై చట్టపరమైన ,న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని పి ఏ సి ఛైర్మన్ గాంధీ తెలియచేసారు. దాన్ని ఎవరు రాశారు. ఎందుకు రాశారు అనేది పక్కన పెడితే మేము 2000 సంవత్సరానికి ముందుగానే కుత్బుల్లాపూర్ మండలంలో మా కష్టార్జితంతో నేను రాజకీయాల్లోకి రాకముందే మా కష్టార్జితంతో అక్కడ స్థలాలు కొనుగోలు చేశాము.

లేదంటే మీరు రాసినవి అసత్యాలని ఒప్పుకోవడంతో పాటు క్షమాపణ చెప్పాలి. అలాగే మీతో ఎవరు ఎందుకు రాపించారో రాష్ట్ర ప్రజలకు వివరించాలి. లేదంటే మీపై మీ పత్రికపై పరువు నష్టం దావా వేసేందుకు ఏ మాత్రం వెనకాడబోమని స్పష్టం చేస్తున్నా. అసత్య వార్త కథనాలు రాసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, పరువు నష్టం దావా వేస్తామని పి ఏ సి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలియచేసారు.

## అమరవీరుల కుటుంబాలకు అండగా రేవంత్ సర్కారు

ఎల్బీనగర్ నీలగిరి వార్త (డిసెంబర్ 19):



తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే సామాజిక న్యాయం జరుగుతుందన్న ప్రజల ఆశలను తెలంగాణ రాష్ట్ర సమితి అడియాసలు చేసిందని, సామాజిక,ఆర్థిక రాజకీయ రంగాలపై బారాస ప్రభుత్వం ప్రకటించిన పథకాలలో దళితులతో పాటు క్రింది కులాల వారిని మభ్యపెట్టి మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ అదికార ప్రతినిది బొంగు వెంకటేష్ గౌడ్ అన్నారు.బుధవారం ఆయన మాట్లాడుతూ.. బడుగు జీవులకు అనేక అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ దళితులకు మూడు ఎకరాల భూమి అన్నారు.దళిత భందు అన్నారు, డబుల్ బెడ్ రూమ్ పథకాల అన్నింటిలోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం దగా చేసిందని ,కులాల తెలంగాణ బడుగు జీవులకు అనేక మోసపూరితమైన అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది తెలంగాణ రాష్ట్ర సమితి.

దళితులకు మూడెకరాల భూమి కాదు కదా! శవాలను పూడ్చటానికి ఆరడుగుల నేల దొరికే పరిస్థితి లేదన్నారు. ఫాంహౌజ్లు సొంత భూములు భవనాలు ఉన్న వారికి సమస్యలు ఎప్పటికీ అర్థం కాదని, బీఆర్ఎస్ పాలనలో కులాంతర వివాహాలు చేసుకున్న హత్యలకు కల్వకుంట్ల చంద్రశేఖర రావు నోరు విప్పి మాట్లాడలేదని మండిపడ్డారు. లిఏడాది కాంగ్రెస్ పాలనలో రేవంత్ రెడ్డి సర్కారు మహిళల కు ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారు. రూ.107.26కోట్ల మందికి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఏడాది కాలంలో వ్యవసాయ రంగానికి 54,280కోట్లను ఏక కాలంలో 2లక్షల రుణ మాఫీ చేసిన ఘనత దేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిది. విజనరీ ముఖ్యమంత్రిగా పదితరాలకు ఉపయోగపడేలా తన ఏడాది పాలను మార్క్ దిశగా అడుగులు పడుతున్నాయని,హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ కి దీటుగా ఫ్యూచర్ సిటిగా తెరమీదికి తెచ్చారని అన్నారు. అత్యాదునిక సదుపాయాలతో ఫార్మా సిటికి పునాధులు వేశారని తెలిపారు. విదేశీ పెట్టుబడులను రాబట్టడంకోసం అధికారులను దావోస్ ,కొరియా అమెరికా దేశాలకు వెళ్లారని అన్నారు. ఏడాదిలో రాష్ట్రం ప్రభుత్వం 76,232కోట్ల విదేశీ పెట్టుబడులను సాధించారని,రాబోవు నాలుగేళ్లలో మరెన్నో విజయాలు సాదించి తెలంగాణను అన్ని రంగాలలో నెంబర్1గా నిలపాలని ఆకాంక్షించారు.

## నిరుపేద వదువుకు పుస్తె, మట్టెలు అందజేత

నీలగిరి వార్త, సూర్యాపేట:-



భావితరాలకు మన సనాతన ధర్మం తెలియపరచడంతో పాటు ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకోవడమే లక్ష్యంగా సదాచార్ ట్రస్టు సేవలం దిస్తుందని ట్రస్టు కన్వీనర్ ఈగా దయాకర్ గుప్తా తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్లో గల సదాచార్ ట్రస్ట్ సేవా మందిర్లో ఆర్థికంగా వెనుకబడినజిడికల్లు గ్రామము ,జనగామ జిల్లా వాస్తవ్యులు ముదుంబై మంజుల - కీఎం శే ఎం కృష్ణమాచార్యులు దంపతుల కుమార్తె పెళ్లికి వధువు సోదరుడు భార్గవా చార్యులుకు పుస్తె మెట్టలను పట్టణ మున్సిపల్ 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ దంపతుల ఆర్థిక సహకారంతో పుస్తె మట్టెలు అందించారు,ట్రస్ట్ కన్వీనర్ ఈగా దయాకర్ గుప్త, విజయలక్ష్మి దంపతులు నూతన వస్త్రాలు అందించారు . ఈ కార్యక్రమంలో ఈగ దయాకర్ గుప్త మాట్లాడుతూ శ్రీ వామనాశ్రమ మహా స్వామీజీ ఆశీర్వచనముతో సాయి ఈశ్వర్ హైదరాబాద్ వారి అధ్యక్షతన ట్రస్ట్ ప్రారంభించి దాతల సహకారంతో ఇప్పటివరకు తెలంగాణలో 92 మంది ఆర్థికంగా వెనుక బడిన వధువులకు పుస్తెలు మట్టెలు,నూతన వస్త్రములు ఇచ్చామని, అందులో ఒక్క సూర్యాపేట పట్టణం లోనే 62 మంది నిరుపేద వధువులకు అందజేసినట్టు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన హిందూమతం లోని నిరుపేద కుటుంబాలకు చెందిన వారు వివాహం చేసుకొనే వదువు పెళ్లి పత్రిక, ఆధార్ కార్డు,తెల్ల రేషన్ కార్డుతో ముందుగా సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాల శివకుమార్, నూకల వెంకటరెడ్డి, కొండపల్లి లక్ష్మా రెడ్డి, మొరిశెట్టి రవి, ఈగ విజయలక్ష్మి, మిర్యాల కవిత తదితరులు పాల్గొన్నారు.

## సెమి క్రిస్మస్ వేడుకలు

**ముఖ్య అతిధిగా పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల**




శేరిలింగంపల్లి నీలగిరి వార్త

క్రిస్మస్ పండుగ సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని భూదేవి హిల్స్ లో ఫ్రెండ్లీ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ షాలేం ఇవాంజికల్ చర్చ్ వారి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నిర్వహించిన సెమి క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిధిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో పాస్టర్స్ సామ్ జాషువ, ఎం.ఎం.సురేష్, రవి బాబు, సుమన్, జయరాజు, ప్రభుదాస్, ఆండ్రుస్ కుమార్, జాన్, విల్సన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పరిశీలన





హయత్ నగర్ నీలగిరి వార్త (డిసెంబర్

డివిజన్ లోని సత్యనారాయణ కాలనీ, వెంకటేశ్వర కాలనీలో ప్రారంబించిన నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను, లెవల్స్ ను స్థానిక కార్పొరేటర్ కళ్ళెం నవజీవన్ రెడ్డి అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాభోవు కాలం లో కాలనీవాసులకు ఎలాంటి సమస్యల తలెత్తకుండా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని వారు అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈ హేము నాయక్ ,వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్ , సత్యనారాయణ కాలనీ అధ్యక్షులు రొయ్య భాస్కర్, వెంకటేశ్వర కాలనీ వెంకట్ రెడ్డి, మరియు అయ్యా కాలనీలా సంక్షేమ సంఘం సభ్యులు శ్రీధర్ రెడ్డి , శ్రీనివాస్, నెహ్రు స్వామి మల్లికార్జున్, సుబ్బా రావు, శేషగిరి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మొబైల్ సేల్స్ సర్వీసింగ్ సెంటర్ ను ప్రారంభించిన మున్సిపల్ ఛైర్మన్



దేవరకొండ నీలగిరి వార్త

యువత వ్యాపార రంగంలో రాణించి ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని దేవరకొండ మున్సిపల్ ఛైర్మన్ అలంపల్లి నరసింహ అన్నారు బుధవారం అయ్యప్ప మొబైల్స్ సేల్స్ అండ్ సర్వీసింగ్ సెంటర్ ను ఆయన కౌన్సిలర్ తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా నిర్వాహకుడు పగిడిమర్రి శ్రీధర్ను అభినందిస్తున్నానని తెలిపారు అనేక సంవత్సరాలుగా సత్యం మొబైల్స్ పట్టణాలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు మొబైల్స్ రంగంలో విశిష్ట సేవలు అందించి వినియోగదారులకు అనుగుణంగా నూతన ఉరవడిని సృష్టిస్తున్న మరొక బ్రాంచ్ ముందు ముందు మరిన్ని విజయాలు సాధించాలని నలుగురికి ఉపాధి కల్పించాలని వ్యాపారంలో వినియోగదారులకు సేవలు అందించాలని తెలిపారు ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ ను నిర్వాహకులు ముసిని అంజిబాబు ముసిని సత్యం పగిడిమర్రి శివ శ్రీధర్ శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముసిని యశ్వంత్ లక్ష్మణ్ 17 వ వార్డు కౌన్సిలర్ చిత్రం ప్రదీప్ నాలుగవ వార్డు కౌన్సిలర్ మొహమ్మద్ రైసోద్దీన్ పులిపాటి ధనంజయ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన సదస్సు

**మటన్ దుకాణ యజమానులతో అవగాహన**

**ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి**



దేవరకొండ నీలగిరి వార్త

స్వచ్ఛ సర్వేక్షన్ 2024 లో భాగంగా దేవరకొండ పట్టణ పరిధిలో ఉన్న మటన్ దుకాణదారులకు ప్లాస్టిక్ వాడక నిషేధించడం గురించి మరియు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి విషయాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి అవగాహన సదస్సు కార్యక్రమంలో భాగంగా సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సక్రు నాయక్ పట్టణ మటన్ దుకాణదారులు పాల్గొనడం జరిగింది.

## మార్కండేయ స్వామి దేవాలయంలో బోరు

**దాతల సహకారం మరువలేనిది అధ్యక్షులు వనం జగదీశ్వర్**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో దేవాలయానికి బోరును వేసి దేవాలయానికి మంచినీటి సౌకర్యాన్ని కల్పించానని పట్టణానికి చెందిన 20 వార్డు కౌన్సిలర్ మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్ తెలిపారు .ఈ సందర్భంగా బోరు దాతగా నిలిచిన శ్రీశైలంను కమిటీ సభ్యులు సన్మానించారు కార్యక్రమంలో మార్కండేయ స్వామి దేవాలయ అధ్యక్షులు వనం జగదీశ్వర్, కార్యదర్శి మసన మణిదీప్ ,చేరుపల్లి యల్లయ్య, వనం చంద్రమౌళి పున్న శ్రీనివాస్ , మాకం చంద్రమౌళి, కొంద్ర సుజిత్ పగిడిమర్రి సతీష్ పున్న వెంకటేష్ నేత పాల్గొన్నారు.

## దేవరకొండలో అభిషేకం మహా పడి పూజ

**సరాబు సాయి శంకర్ తొమ్మిదవ మహా పడిపూజ**

**పెద్ద ఎత్తున హాజరైన అయ్యప్ప స్వామి భక్తులు**





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని సరాబు సాయి శంకర్ గురుస్వామి సరాబు ధనంజయ సుకన్య రాణి గార్ల నేతృత్వంలో బుధవారం రాత్రి వైష్ణవి గార్డెన్స్ లో అయ్యప్ప స్వాములకు తొమ్మిదవ మహా పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా స్వామి వారికి కీర్తనలు అభిషేకలతో అర్చనలతో ప్రాంగణమంతా స్వామియే శరణమయ్యప్ప అంటూ భజనలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అభిషేకం మహా పడిపూజ దాత సరాబు సాయి శంకర్ గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆయన తెలిపారు చంద్రమౌళి గురుస్వామి నాగేశ్వరరావు గురుస్వామి చేతుల మీదుగా మెట్ల పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో సరాబు ధనంజయ సుకన్య రాణి పట్టణ ప్రముఖులు అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వైశ్య కార్పొరేషన్ చైర్మను :కల్వ సుజాత



నీలగిరి వార్త హైదరాబాద్

కొమురంభీమ్ ఆసిఫాబాద్ ఆర్య వైశ్య మహాసభ ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మహిళా విభాగ ప్రమాణ స్వీకార కార్యక్రమం చేయించిన తెలంగాణ ఆర్య వైశ్య కార్పోరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత గుప్త .

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మాజీ మున్సిపల్ చైర్మన్

ఎల్లారెడ్డి మండలం రేపల్లెవాడ గ్రామంలోని పిట్ల స్వప్న హైదరాబాద్ నుండి ఎల్లారెడ్డి కి వస్తుండగా కోల్చారం దగ్గరా ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంలో డివైడర్ కు డీకోని క్రిందపడి చనిపోవడం జరిగింది..విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ రేపల్లెవాడ గ్రామానికి వెళ్ళి స్వప్న పార్థీవ దేహానికి పూలమాల వేసి, కుటుంబానికి ఆధర్య పడద్దు ధైర్యంగా ఉండాలని మన ధైర్యం కల్పించి, 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.గౌరవ ఎమ్మెల్యే మదన్మోహన్ గారి దృష్టికి తీసుకెళ్ళి కుటుంబానికి అన్నివిధాలుగా మరింత అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆయనతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాం రెడ్డి, మాజీ జడ్పీటీసీ సామెల్, తిమ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రేపల్లెవాడ గ్రామ మాజీ సర్పంచ్ దుద్దుల సాయిరాం, గ్రామ అధ్యక్షులు పిట్ల యాదయ్య, కృష్ణ, రమేష్, వెంకట్రాములు, గ్రామస్తులు తదితరులున్నారు.



## తప్పుడు నిర్ణయాలు తీసుకున్న అధికారులను సస్పెండ్ చేయాలి

**ప్రైవేట్ భూముల ఇండ్ల ప్లాట్లను నిషేధిత భూములు గా చూపడం సరికాదు**

**రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్.**



నీలగిరి వార్త, సూర్యాపేట:-

ప్రైవేట్ వ్యక్తులు ముప్పై ఏళ్ల క్రితం వెంచర్ లలో కొనుగులు చేసిన భూములను నిషేధిత భూముల జాబితాలో పెట్టి తప్పుడు నిర్ణయాలు తీసుకొని ప్రజల ను ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు సావిత్రిబాయి పూలే జాతీయ విశిష్ట సేవా అవార్డు గ్రహీత పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వం ను కోరారు. గురువారం సూర్యాపేట మున్సిపాలిటీ కార్యాలయం లో నిషేధిత భూముల జాబితా ను సరిచేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన విలేకరులతో మాట్లాడుతూ 30ఏళ్ల క్రితం సూర్యాపేట పట్టణం లోని ఈనాడు ఆఫీస్, కొత్త బస్టాండ్, ఎస్వి కళాశాల సమీపంలో చేసిన వెంచర్ లలో ఎంతో మంది పేదలు భూములు కొన్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రస్తుతం ఎల్ ఆర్ ఎస్ చేసుకోవాలని సూచిస్తే ప్రజలు ప్రభుత్వ కార్యాలయం కు వెళ్తే వారి భూములు నిషేధిత భూములు గా ఆన్ లైన్ లో చూపడం తో ఆందోళన కు గురౌతున్నారని చెప్పారు. ఈ విషయం పై అధికారుల ను సంప్రదిస్తే తమకు సంబంధం లేదని పై అధికారులను కలవాలని చెప్పడం తో సామాన్యులు తీవ్ర మనోవేదన కు గురౌతున్నారని అన్నారు. సొంత డబ్బులు, అప్పు చేసి తమ బిడ్డల ఉజ్వల భవిష్యత్ కోసం భూములను కొంటె ఇప్పుడు తమ భూములు నిషేధిత భూములు గా ఆన్ లైన్లో చూపడం తో ఎంతో మంది కార్యాలయం ల చుట్టూ తిరుగుతున్నారని పంతంగి వీరస్వామి గౌడ్ చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి అధికారులకు ఆదేశాలు జారిచేసి ఆన్ లైన్లో జరిగిన పొరపాట్ల ను సవరించి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఎల్ ఆర్ ఎస్ కోసం ఆఫీస్ లో సిబ్బంది ని పెంచాలని పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రయివేట్ భూముల ను అధికారులు ప్రభుత్వం భూములు గా చూపడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలొ ఆయన వెంట రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షులు జలగం సత్యం గౌడ్, జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్నె శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, దంతల రాంబాబు, జిల్లా కార్యదర్శి మండాది గోవర్ధన్ గౌడ్, జిల్లా కోశాధికారి పాల సైదులు, పట్టణ కార్యదర్శి పట్టేటి కిరణ్, పట్టణ గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, ఆకుల మారయ్య గౌడ్, ఐతగాని మల్లయ్య గౌడ్, ఖమ్మం పాటీ అంజయ్య గౌడ్ ,పాష నీలయ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

**మానవత్వానికి మారుపేరుగా నిలుస్తున్న ఎన్ హెచ్ ఆర్ సి**

**సేవా తత్పరత పెంపొందించుకొనిదాతృత్వాన్ని పెంచాలి**

**ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా**




దేవరకొండ నీలగిరి వార్త




పెరుగుతున్న చలి తీవ్రతను గుర్తించిన ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా ఆధ్వర్యంలో ఆయన సొంత ఖర్చులతో పట్టణంలోని మతిస్థిమితం లేని వ్యక్తులు వృద్ధులు అనాధలు అభాగ్యులకు గురువారం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలి నుండి వెచ్చదనం ఇవ్వడం కోసం దుప్పట్లు అందజేశామని తెలిపారు. సమాజానికి సమాజంలోని అణగారిన పేదవారికోసం ఎన్ హెచ్ ఆర్ సి తన వంతు సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఎంత సంపాదించామన్నది ముఖ్యం కాదని సహాయ గుణం అలవర్చుకొని ఇతరులకు సహాయం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముసిని అంజన్ జున్ని దయ అంకూరి రాజేష్ శ్రీను అల్తాఫ్ గార్లపాటి శ్రీను లు పాల్గొన్నారు.

## శ్రీ కొవ్వూరి బాలకృష్ణయ్య స్మారక విద్యానిధి :కొవ్వూరి జగన్నాథం



నీలగిరి వార్త నిజాంబాద్:

శ్రీ కాశీ అన్నపూర్ణ వాసవి ఆర్య వైశ్య హృదశ్రమం మరియు నిత్యాన్న సత్రం వారి ప్రతిష్టాత్మక శ్రీ కొవ్వూరి బాలకిష్టయ్య స్మారక విద్యానిది ప్రతిభ కలిగి చదువుకోలేని విద్యార్థుల కు చేసే ఆర్థిక సహాయం లో భాగంగా షిర్డీ లోని శ్రీ సాయి సన్నిధి భవనంలో మహారాష్ట్ర విద్యార్థులకు 35 లక్షల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాశీ సత్రం అధ్యక్షులు శ్రీ భవనాసి శ్రీనివాసా గారు ప్రధాన కార్యదర్శి శ్రీ బచ్చు విలాస్ కోశాధికారి శ్రీ నందకుమార్ గాడేవార్ మరియు వాసవి ఆర్య వైశ్య బిల్డింగ్ సొసైటీ (శ్రీవారి సన్నిధి) తిరుపతి సభ్యులు శ్రీ కొవ్వూరి గుండయ్య మరియు శ్రీ కొవ్వూరి జగన్ , మరియు పద్మ జగన్ , జిల్లా ప్రకాష్ పాల్గొన్నారు.

## అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి



సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త :-

నీలగిరి వార్త హైదరాబాద్:-

పేద ఆర్య వైశ్యులకు అండగా సీఎం సహాయనిధి అని టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.నాగోల్ లోని ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు కార్యాలయంలో మేడిపల్లి కి చెందిన అనసూయ మహాజన్ కి మంజూరు ఐన సీఎంఎఫ్ చెక్కును వారి కుమారునికి అందజేయడం జరిగింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి అండగా నిలుస్తుంది అని ఆయన అన్నారు.సీఎంఆర్ఎఫ్ నీ అందరూ వినియోగించుకోవాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీధర్, చికోటి సంపత్ , జిల్లా వంశీ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండలో చబుత్రఆపరేషన్

**అష్టదిగ్బంధనం చేయనున్న పోలీసులు**

**యువత పోలీసుల ఆదేశాలను అనుసరించాలి**

**రాత్రి 10 గంటల నుండి 12 గంటల సమయంలో తనిఖీలు**

**అనవసరంగా రోడ్లపై వచ్చే యువతపై కౌన్సిలింగ్**

**8 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు**

**30 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**సరైన పత్రాలు చూపించని ద్విచక్ర వాహనదారులు**

**పట్టణంలో అన్ని వార్డులలో పోలీసుల తనిఖీ**

**మరిన్ని తనిఖీలు నిర్వహిస్తాం**

**యువత సన్మార్గంలో పయనించాలి**

దేవరకొండ నీలగిరి వార్త






పోలీసులంటే నేరం చేసే వారికి భయంతో పాటు చట్టం పని చట్టం చేస్తుందని తెలిసే విధంగా దేవరకొండ పోలీసులు విన్నుతమైన చర్యలు చేపట్టారు. బాధ్యతారహితంగా ఇష్టానురసంగా ద్విచక్ర వాహనాలతో మద్యం సేవించి అర్ధరాత్రి సమయంలో చెక్కర్లు కొడుతూ చలామణి అవుతున్న యువతను సక్రమ మార్గంలో పెట్టేందుకు కౌన్సిలింగ్ ఇవ్వడం కోసం చబుత్ర ఆపరేషన్ చేపట్టినట్లు దేవరకొండ సీఐ నరసింహులు తెలిపారు. నల్గొండ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు దేవరకొండ డిఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి 10 గంటల నుండి 12 గంటల వరకు పట్టణాల్లోని అన్ని వార్డులలో పోలీసు బృందాలు ముక్కుమ్మడిగా అనవసరంగా తిరిగేటువంటి ద్విచక్ర వాహనాలపై తిరిగే వారిని గుర్తించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 మంది పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నిర్వహించామని 30 మంది వాహనాల తనిఖీ చేసినట్లు సరైన గుర్తింపు పత్రాలు లేని కారణంగా వాహనాలను అదుపులో తీసుకున్నట్లు తెలిపారు. ప్రతినిత్యం చెబుత్ర ఆపరేషన్ దేవరకొండ పట్టణంలో ఇదే తరహాలో తనిఖీలు నిర్వహించి బయటకు వచ్చే అవసరాన్ని పూర్తి వివరాలు సేకరిస్తామని తెలిపారు.

**యువత అర్ధరాత్రి రోడ్లపై తిరిగితే జైలుకే**

దేవరకొండ పట్టణ పరిసర ప్రాంతాలలో అనవసరంగా రాత్రి సమయంలో జులాయిగా తిరిగి గొడవలకు కారణమయ్యే టువంటి వారిపై చట్టపరమైన చర్యలు చేపడతామని తెలిపారు. బుల్లెట్ వాహనాలను విపరీతమైన సౌండ్ తో వాహనాలు నడిపిన పట్టణంలోని అన్ని వార్డులో పోలీస్ గస్తీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి పట్టుబడితే జైలుకు పంపిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎస్సైలు అజ్మీర రమేష్, కోటేష్, సాల కమ్మ, పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు ఇల్లందుల వరలక్ష్మి జ్ఞాపకార్థం జిల్లా పరిషత్ పాఠశాలకు మౌలిక వసతులు

**1,20,000 రూపాయలతో ఫ్యాన్లు వైరింగ్ ట్యూబ్ లైట్లు ఇన్వెటర్ అందజేత**

**ఇంవేటర్ను అందజేసిన ఇల్లందుల శ్రవణ్ కుమార్**

**దేవరకొండ జిల్లా పరిషత్ పూర్వ విద్యార్థుల దాతృత్వం మరువలేనిది**

**పాఠశాల అభివృద్ధిలో భాగం అవుతున్న పూర్వ విద్యార్థులు**

**ఇల్లందుల రవికుమార్ ఇల్లందుల శ్రవణ్ పాఠశాలకు అభివృద్ధికి ఎంతో కృషి**

**దాతలను సన్మానించిన ప్రధానోపాధ్యాయుడు చేరుపెల్లి శ్రీనివాస్**



దేవరకొండ నీలగిరి వార్త

పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న పూర్వ విద్యార్థులు సేవలు వెలకట్టలేనివని పూర్వ విద్యార్థి ఇల్లందుల రవికుమార్ అందించిన ఆర్థిక సహాయం పాఠశాల ఎన్నటికీ మర్చిపోలేదని దేవరకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాసులు అన్నారు. పట్టణానికి చెందిన ఇల్లెం దుల బుచ్చి రాములు కుమారుడు ఇల్లందుల రవికుమార్ ఆయన తల్లి అయిన కీర్తిశేషులు ఇల్లందుల వరలక్ష్మి జ్ఞాపకార్థం గురువారం పాఠశాలలో 1,20,000 తో 12 గదులకు ఫ్యాన్లు వైరింగ్ లతో పాటు మౌలిక వసతులను కల్పించారు. అంతేకాకుండా ఇల్లెందుల శ్రవణ్ కుమార్ తాను సైతం పూర్వ విద్యార్థిని తెలిపి తన వంతు సహాయంగా ఇన్వేటర్ను అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో దాతలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహన్ లు మాట్లాడుతూ పాఠశాలలో విద్యను అభ్యసించి తిరిగి పాఠశాలకు మౌలిక వసతుల కల్పనలో భాగస్వాములు అవుతున్న విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో మంచి బోధన కలిగిన ఉపాధ్యాయులచే విద్యను పొంది బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను సైతం సన్మానించారు. అనంతరం దేవరకొండ నృత్య మయూరి చిలుకూరి అక్షరవెంకటేశ్వర్ భరత నాట్యంతో సభకులను అలరించింది. ఈ కార్యక్రమంలో ఇల్లందుల బుచ్చి రాములు, ఇల్లందుల శ్రవణ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, ప్రధానోపాధ్యాయులు చేరుపెల్లి శ్రీనివాసులు ,ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహన్, గుద్దేటి జంగయ్య , ఎచ్చశ్రీనివాస్, బాల గణేష్, పందిరి వెంకన్న, ఉపాధ్యాయులు పెద్దన్న, కల్లాల సంతోష్ రెడ్డి ,బక్కయ్య, శ్రీపతిరావు, కర్నాటి పాండరీనాథ్ ,అబీద్అలీ, సైదులు, సీనయ్య, నాగరాజు, చంద్రయ్య, అంజయ్య, లౌక్య, బాబ్జి ,జగదీశ్వర్ ,రవి, నగవాణి, కళ్యాణి, విజయలక్ష్మి, మెజీషియన్ పానుగంటి వెంకటేష్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరు తుది జాబితా జనవరి 6 న ప్రకటన

**రాజేశ్వర్ వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన వివిధ రాజకీయ పార్టీల నేతలతో కలిసి వేములవాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో రాజేశ్వర్ వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి సమావేశాన్ని నిర్వహించినారు ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు ఓటరుగా నమోదు చేసుకున్న పట్టభద్రుల మరియు టీచర్స్ ఓటరు తుది జాబితాను డిసెంబర్ నెల 30 న ప్రకటించబడునని ఆర్డీఓ అన్నారు స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరు నమోదు జాబితాను జనవరి 6 న ప్రకటించబడు నన్నారు స్వంత గృహాలు లేని వారు మరియు తర్డ్ జెండర్స్ ఓటరు నమోదు చేసుకొనుటకు ప్రభుత్వం అవకాశం కల్పించినందున ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు ఇట్టి సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పొలాస నరేందర్ మైలారం రాము బీఆర్ఎస్ పార్టీ పిన్నింటి హన్మాండ్లు బీజేపి పార్టీ రామస్వామి గౌడ్ టిడిపి నేతల తో పాటుగా డిప్యూటీ తహసిల్దార్ రజిత మరియు ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా వ్యాఖ్యలతో దేశ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయి

**భారత రాజ్యాంగానికి ఇది ఘోర అవమానం.**

**రాజ్యాంగ నిర్మాతను బీజేపీ ప్రతి సారి హేళన చేస్తోంది.**

**అమిత్ షా పై చర్యలు తీసుకునేంత వరకు కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుంది.**




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

లోకసభ లో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా డా.బిఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ అమిత్ షా ను వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో రాష్ట్ర మంత్రులతో మరియు సహచర ఎమ్మెల్యేలతో ఎమ్మెల్సీలతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ తది తరులు పాల్గొన్నారు.



## నరేందర్‌ని సన్మానించిన పిన్నింటి హన్మాండ్లు పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి అధ్యక్షులు పట్టణ వ్యాపార సంఘం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ గా మరియు రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులుగా నియమింపబడిన శుభ సందర్భంగా పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి మరియు పట్టణ వ్యాపార సంఘం అధ్యక్షులు పిన్నింటి హన్మాండ్లు గారు శాలువాతో సన్మానించారు పోలాస నరేందర్ ని సన్మానించిన సందర్భంగా పిన్నింటీ హన్మాండ్లు మాట్లాడుతూ బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులుగా నియమించడం పట్ల హర్షం వ్యక్తపరుస్తూ గత 40 ఏండ్ల నుండి ప్రజలకు ఎంతో సేవ చేసిన అనుభవం ఉన్న వ్యక్తి అని బీసీ ల సమస్యలు తెలిసిన వ్యక్తిని నియమించడం చాల సంతోషమన్నారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ గా నియమించబడిన పొలాస నరేందర్ మాట్లాడుతూ బీసీల ఐక్యత కొరకు బీసీల సంక్షేమం కొరకు అహర్నిశలు శ్రమిస్తానని బీసీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుటకు కృషి చేస్తానని నరేందర్ అన్నారు సన్మాన కార్యక్రమం లో బీసీ సాధికారిత సంఘం రాజన్న సిరిసిల్లా జిల్లా నాయకులు మైలారము రాము రామస్వామి గౌడ్ లు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో మా జిల్లా ఎప్పుడూ ముందుంటుంది

**కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ మరియు తెలంగాణ విద్యా శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న స్కూల్ ఎర్త్ క్లబ్ - యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం లో భాగంగా కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో లీడ్ ఎర్త్ లీడర్స్ కాంక్లేవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి
గౌరవ అతిథి, కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ సిజిఆర్ సంస్థ, విద్యార్థులను భాగస్వాములను చేసి చేపట్టిన పర్యావరణ కార్యక్రమాలను అభినందించారు. విద్యార్థులందరూ వారి వారి పాఠశాలల్లో, పల్లెల్లో కలిసి కట్టుగా పర్యావరణ సంరక్షణలో పాల్గొని జిల్లాని ఉన్నత స్థాయిలో ఉంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిజిఆర్ అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఒక గొప్ప సంకల్పంతో ప్రారంభించిన యంగ్ ఎర్త్ లీడర్స్ కార్యక్రమం ఈ స్థాయిలో విజయవంతం కావాడానికి ముఖ్య కారణం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే అని కొనియాడారు. విద్యార్థులతో మాకు ఈ సమన్వయం ఇలాగే ఉంటే త్వరలోనే రాష్ట్రాన్ని పచ్చగా మార్చగలమని ధీమా వ్యక్తం చేశారు. ఆచార్య ఉపేందర్ రెడ్డి, వందేమాతరం రవీంద్ర, జడ్.పి.హెచ్.ఎస్ భిక్నూర్ హెచ్ఎం వారి పర్యావరణ ఉపన్యాసాలతో విద్యార్థులకి చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా, జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. రాజు, డిఆర్డిఓ ఎం. సురేందర్, ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ రామకృష్ణ, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ ఎం. జ్యోతి, డిఏఓ తిరుమల ప్రసాద్ లు హాజరయ్యారు. జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాం రెడ్డి ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.
ఈ కార్యక్రమంలో సిజిఆర్ వ్యవస్థాపకులు లక్ష్మారెడ్డి, సిజిఆర్ రాష్ట్ర కార్యదర్శి యానాల వెంకట్ రెడ్డి, సీజీఆర్ సభ్యులు అన్నమయ్య, అనుదీప్, జ్ఞానేశ్వర్, నగేష్, నల్సార్ విశ్వవిద్యాలయ విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలల టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పరిధిలలో పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగించాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



మున్సిపల్ పరిధిలలో పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి జిల్లాలోని మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శానిటేషన్, ఇందిరమ్మ ఇండ్ల సర్వే, పన్నుల వసూళ్లు, అమృత్ పథకం, ఇంజనీరింగ్ పనులు, నర్సరీల్లో మొక్కల పెంపకం, వీధి లైట్లు, ఇంటింటి చెత్త సేకరణ, అడ్వర్టైజ్మెంట్ల పై పన్నుల వసూళ్లు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ పరిధుల్లో శానిటేషన్ కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని అన్నారు. ఇంటింటి చెత్త సేకరణ వంద శాతం జరగాలని తెలిపారు. ముఖ్యంగా కమర్షియల్ ప్రాంతాల్లో చెత్తను రోజువారీ తీయాలని అన్నారు. నాటిన మొక్కలకు రోజువారీ వాటరింగ్ జరగాలని, రెండు షిఫ్ట్ లో వాటరింగ్ పోయాలని తెలిపారు. రూట్ వారీగా సిబ్బందికి డ్యూటీలు వేయాలని తెలిపారు. ఇంటి పన్ను వసూళ్లు వంద శాతం జరగాలని తెలిపారు. రెగ్యులర్ తో పాటు పెండింగ్ ఏరియర్స్ కూడా వసూలు చేయాలని తెలిపారు. అలాగే ట్రేడ్ లైసెన్సుల పన్నులు వసూళ్లు చేయాలన్నారు. నీటి సరఫరాలో అంతరాయం కలుగకుండా నిరంతరం సరఫరా చేయాలనీ తెలిపారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ క్రింద మంజూరైన నిధులతో పనులు పూర్తిచేసి ఫోటోలు, నిధుల ధ్రువీకరణ పత్రాలను సమర్పిం చాలని తెలిపారు. అధికారికంగా హోర్డింగ్ ఏర్పాటు చేసినట్లు గమణించామని, వాటిని తొలగించాలని, అడ్వర్టైజ్మెంట్ చార్జీలు వసూలు చేయాలని సూచించారు. అమృత్ పథకం, వివిధ పథకాల క్రింద మంజూరైన పనులు పూర్తి చేయాలనీ తెలిపారు. నర్సరీల్లో అవసరమైన లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు పెంచాలని తెలిపారు. వీధి లైట్లు వెలిగే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ లు శ్రీహరి, స్పందన, మున్సిపల్ ఇంజనీర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్, మేనేజర్లు, పలు విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులపై మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ కనికరపు రాకేష్ ఘాటు వ్యాఖ్యలు

**ఆది శ్రీనివాస్‌ను విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరిక**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



ఆది చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారు
గత పదేళ్ళలో బిఆర్ఎస్ లీడర్లు చేయలేని అభివృద్ధిని మేము పది నెలల్లోనే చేసి చూపిస్తే చూడలేక పోతున్నారు ఎవరు అవునన్నా కాదన్నా వేములవాడ అభివృద్ధి ఆదితోనే సాధ్యం గత పదేళ్లుగా ఎన్నడూ లేవని నోర్లు ఈ రోజు ఎందుకు లేస్తున్నట్లో కేవలం మీ మనుగడ కొరకు మా నాయకులను విమర్శించడం సరికాదు గత పదేళ్ల పాలన ఎట్లా ఉందో మా పది నెలలో పాలన ఎట్లా ఉందో తెలియడం లేదా మీ కల్లబొల్లి మాటలు నియోజకవర్గ ప్రజలు నమ్మే స్థితిలో లేరన్న విషయం గమనించండి ముమ్మాటికీ వేములవాడ గడ్డ కాంగ్రెస్ అడ్డానే కాదన్నా వేములవాడ అభివృద్ధి ఆదితోనే సాధ్యం గత పదేళ్లుగా ఎన్నడూ లేవని నోర్లు ఈ రోజు ఎందుకు లేస్తున్నట్లో కేవలం మీ మనుగడ కొరకు మా నాయకులను విమర్శించడం సరికాదు గత పదేళ్ల పాలన ఎట్లా ఉందో మా పది నెలలో పాలన ఎట్లా ఉందో తెలియడం లేదా మీ కల్లబొల్లి మాటలు నియోజకవర్గ ప్రజలు నమ్మే స్థితిలో లేరన్న విషయం గమనించండి ముమ్మాటికీ వేములవాడ గడ్డ కాంగ్రెస్ అడ్డానే అని తెలిపారు కార్యక్రమంలో చార్ల చారి తదితరులు పాల్గొన్నారు.

## మోసం చేసిన వ్యక్తిని రిమాండ్ చేసిన వేములవాడ పోలీసులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి




వీర ప్రసాద్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వేములవాడ
వేములవాడ టౌన్ పరిధిలో యూనియన్ బ్యాంకు లో శాత్రాజుపల్లి చెందిన గుడిసె మాణిక్యం అను వ్యక్తి డబ్బులు 20,000 రూపాయలు అతని అకౌంట్ నుండి తీసుకుని లెక్క పెట్టేటప్పుడు పక్కనే ఉన్నటువంటి సిరిసిల్లకు చెందిన పిసుక వెంకటేష్ అనునతడు అతనికి మాయమాటలు చెప్పి తన లెక్కబెడుతానని అతని నుండి డబ్బులు తీసుకుని అందులో నుంచి 2000 రూపాయలు అతనికి తెలియకుండా తీసి మిగిలిన డబ్బులు అతనికి ఇచ్చి అక్కడ నుంచి పారిపోయాడు గుడిసె మాణిక్యం ఫిర్యాదు మేరకు పోలీస్ వారు కేసు నమోదు చేసి నిందితుడైన పిసుక వెంకటేశంను పట్టుకొని రిమాండ్ కు తరలించడం అయినది అని తెలిపారు.

## మండల పాలనపై తహసిల్దార్‌లు పట్టు సాధించాలి: జిల్లా కలెక్టర్



ఖమ్మం, డిసెంబర్ 19:

మండలంలో పాలనపై తహసీల్దార్లు పట్టు సాధించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రెవెన్యూ శాఖ పనితీరుపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సమీక్షించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణల తొలగింపు, ధరణి, ప్రజావాణి దరఖాస్తులు, మీసేవా దరఖాస్తులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఓటర్ల జాబితా తయారీ, తదితర అంశాలపై కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సంక్రాంతి లోపల ధరణిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లాలో 4,400 ధరణి దరఖాస్తులు పెండింగ్ ఉంటే వీటిలో దాదాపు 2400 దరఖాస్తులు ఫిజికల్ ఫైల్ అందని కారణంగా పెండింగ్ ఉన్నాయని, వీటిని పూర్తి చేసేందుకు సంబంధిత ఫైల్స్ వెంటనే రెవిన్యూ డివిజన్ అధికారి,అదనపు కలెక్టర్, కలెక్టర్ కార్యాలయాలకు అందించాలని కలెక్టర్ తెలిపారు. మండలాల్లో పెండింగ్ ఉన్న దరఖాస్తులు త్వరగా పరిష్కరించేందుకు ఎటువంటి వ్యూహం పాటించాలో ఒక ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. ప్రతి తహసిల్దార్ తన దగ్గర ఉన్న పెండింగ్ దరఖాస్తులు ఎలా పరిష్కరించాలో ప్రణాళికను రెవెన్యూ డివిజన్ అధికారికి సమర్పించాలని, సంక్రాంతి వరకు ఎట్టి పరిస్థితుల్లో దరఖాస్తులు పరిష్కారం అవ్వాలని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లా డుతూ, ఖమ్మం, కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో ఆక్రమణకు గురైన ప్రైమ్ ల్యాండ్స్ ను ఎటువంటి నోటీసులు జారీ చేయకుండా వెంటనే ప్రభుత్వం స్వాధీనంలోకి తీసుకోవాలని అన్నారు. మండలాల వారీగా ఉన్న ప్రభుత్వ భూముల వివరాలు, ఎంత భూమి ఆక్రమణకు గురైంది, ఎవరు ఆక్రమించారు, దానికి గల కారణాలు, ప్రస్తుత స్థితిగతులు మొదలగు అంశాలపై నివేదిక అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, ఖమ్మం, కల్లూరు రెవెన్యూ డివిజన్ అధికారులు నర్సింహారావు, రాజేందర్, తహశీల్దార్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారుల రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా బొజ్జ కనకయ్య



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి

వేములవాడ నృత్య కళానికేతను సేవా సంస్థ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులుగా బొజ్జ కనుకయ్యను ఎన్నిక చేసిన నియామక ధృవీకరణ పత్రం నుఅందజేయనైనది అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమకారుల ఫోరం న్యాయ సలహాదారులు నేరెళ్ల తిరుమల గౌడ్ గారికి కూడా నియామక ధృవీకరణ పత్రమును అందజేసి ఘనంగా సన్మానించడం జరిగింది జిల్లా అధ్యక్షులు బొజ్జ కనకయ్య మాట్లాడుతూ నన్ను ఎన్నిక చేసిన రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు జిల్లాలో ఉన్న ఉద్యమకారులందర్నీ కలుపుకొని ముందుకు వస్తానని తెలియజేశారు అనంతరం నూతన ఎన్నికైన జిల్లా అధ్యక్షులువారాల దేవయ్య మరియు న్యాయ సలహాదారులు కళాకారులు అందరికి కలిసి ముందుగా శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించ నైనది ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు కళాకారులు విభాగం రాజన్న సిరిసిల్లజిల్లా అధ్యక్షుడు వారాల దేవయ్య బోయిన్పల్లి మండల కళాకారుల అధ్యక్షులుమొగిళోజి లక్ష్మీ రాజాం చందుర్తి మండల కళాకారులు అధ్యక్షులు దో%శీ%గరి లక్ష్మీరాజ్యం జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి శంకరయ్య బొడ్డు నారాయణ జిల్లా కోశాధికారి చిలుముల రమేష్ చారి బిల్ల వెంకట్ నరసయ్య జిల్లా సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాజేశం గౌడ్ తదితరులు కళాకారులు పాల్గొన్నారు.



## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




ఖమ్మం, డిసెంబర్ 19:

పోలీసు కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పోలీస్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గారు ముఖ్యతిధిగా హాజరై సెమి క్రిస్మస్ కేక్ ను కట్ చేసి, అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... పోలీస్ కుటుంబాలు ప్రతి ఏడాది సెమీ క్రిస్మస్ వేడుకలు ఆనందోత్సాహాల నడుమ అట్టహాసంగా నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఏసుక్రీస్తు పుట్టిన రోజైన క్రిస్మస్ శాంతి, సంతోషాలకు ప్రేమ, త్యాగనిరతికి చిహ్నమని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి చోట పండుగ వాతావరణం సెమీ క్రిస్టమస్ వేడుకలు ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రేమ, కరుణ సామరస్య విలువలను కలిగి ఉండాలని కోరారు.
ఈ వేడుకల్లో పోలీస్ కుటుంబాలు పెద్దసంఖ్యలో పాల్గొని ఏసుక్రీస్తును ఆరాధిస్తూ ప్రార్థనలు, గీతాలాపనలు చేశారు. క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు.
కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) నరేష్ కుమార్, ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, అడిషనల్ డీసీపీ (ఏఆర్) విజయబాబు, ఏసీపీలు నర్సయ్య, సాంబరాజు, శ్రీనివాసులు, ఆర్ ఐ లు కామరాజు, సాంబశివరావు, అప్పలనాయుడు, సిఐ హనూక్ , సువార్తకులు సత్యకుమార్ పాల్గొన్నారు.



## చెట్టు నరికినందుకు జరిమానా

ఖమ్మం బ్యూరో నీలగిరి వార్త



ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని డివిజన్ 49 లో చెట్టు నరికినందుకు మున్సిపల్ అధికారులు హార్టికల్చర్ ఆఫీసర్ బెల్లం రాధిక శానిటరీ ఇన్స్పెక్టర్ భీమయ్య ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ డిఆర్ఎఫ్ సిబ్బందితో కలిసి చెట్టు కొట్టిచ్చిన శ్రీనివాస గుప్తా కు గురువారం10,000 రూపాయల జరిమానా విధించడం జరిగినది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్లను నరకడం వంటి చర్యలు పర్యావరణానికి నష్టం కలిగించే కారణంగా చెట్లు నరికే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని మున్సిపల్ కమిషనర్ తెలియజేయడం జరిగినది. ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో చెట్లు మొక్కలు పెంచడానికి ప్రత్యేక కార్యచరణ చేపట్టి కార్పొరేషన్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటడం చెట్లు పెంచడం లాంటి కార్యక్రమాలు చేపడుతున్నాం ఒక మొక్క చెట్టుగా మారటానికి చాలా సంవత్సరాలు టైం పడుతుంది ఆ మొక్క పెరగడానికి మున్సిపల్ సిబ్బంది చాలా మంది చాలా రకాలుగా కష్టపడుతూ ఉంటారు నీళ్లు పెట్టడం సంరక్షించడం లాంటిది చేపట్టి మొక్కల్ని బతికిస్తున్నారు . అందువల్ల ఎవరు మొక్కలను గాని చెట్లను గాని నరకడం గాని తొలగించడం గాని చేయొద్దని కమిషనర్ హార్టికల్చర్ ఆఫీసర్ ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో ప్రజలందరికీ తెలియజేయడం జరిగినది సాధ్యమైనంతవరకు మొక్కల్ని పెంచుతూ పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు మొక్కలు పెంచడం వల్ల పర్యావరణానికి చాలా ఉపయోగాలు ఉన్నందున అందరూ సాధ్యమైనంతవరకు మొక్కల్ని పెంచేలా ఉన్న చెట్లని కాపాడుకోవాలని అన్నారు.

## శ్రీ హర్షకు కన్నీటి వీడ్కోలు అంతిమయాత్ర



రఘునాథపాలెం నీలగిరి వార్త



డిసెంబర్ 19 రఘునాథపాలెం మండలం కోయచలక గ్రామానికి చెందిన చెరుకూరి వీరబాబు నాగమణి దంపతుల పెద్ద కూతురు చెరుకూరి శ్రీహర్ష 13. బుధవారం వైరాలో జరిగిన లారీ యాక్సిడెంట్లో మరణించిన విషయం తెలిసిందే జరిగిన చెరుకూరి శ్రీహర్ష అంతిమ యాత్రలో ఏఎంసి మాజీ చైర్మన్ మాను కొండ రాధాకిషోర్, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, లకావత్తు సైదులు, మాజీ ఎంపీటీసీ యార్లగడ్డ హనుమంత రావు, దీప్లా నాయక్, కొంటెముక్కల నాగేశ్వరావు, నర్సిరెడ్డి కోయచలక గ్రామ పెద్దలు చెరుకూరి పూర్ణచంద్రరావు, మాదంశెట్టి హరిప్రసాద్ చెరుకూరి బిక్షమయ్య, చెరుకూరి ముత్తయ్య, చెరుకూరి కృష్ణారావు, మాదంశెట్టి సీతారాములు, తోట వెంకటేశ్వర్లు, చెరుకూరి సీతారాములు, అమరం అప్పారావు, రఘునాథపాలెం మండల కాంగ్రెస్ నాయకులు అరవికట్ల ప్రేమ్ కుమార్, వాంకుడోత్ దీప్లా నాయక్, మహిళలు యువకులు అంతిమయాత్రలో పాల్గొని ప్రగాఢ సానుభూతి శ్రద్ధాంజలి నివాళులు అర్పించి సంఘీభావం తెలియజేశారు.

## జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బ్యాంకు లింకేజి విభాగం సమీక్ష



ఖమ్మం టౌన్, నీలగిరి వార్త:

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలోని బ్యాంకు మేనేజర్స్, యస్.హెచ్.జి బ్యాంకు లింకేజి డిజిటల్ హెచ్.యల్.పి/యం.సి.పి లపై ఒక రోజు అవగాహన కార్యక్రమం గురువారం జరిగింది. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ( సెర్ఫ్) ఆధ్వర్యంలో స్థానిక టీటీడీసీ భవన్ లో జరిగింది. ఈ కార్యక్రమం నకు సెర్ప్ (హైదరాబాద్) నుండి డా.యస్. రమేష్ (నేషనల్ రిసోర్స్ పర్సన్), ఆర్.సన్యాసయ్య(డి.ఆర్.డి.ఓ.), యం.డి నూరుద్దీన్(అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి) ఖమ్మం, భద్రాద్రి జిల్లాల లీడ్ బ్యాంకు మేనేజర్స్, డి.డి.యం. నాబార్డు, ఖమ్మం, హైదరాబాద్ నుండి నరసింహ స్వామి( పీఎం సేర్ఫ్), వీరమల్లు(పీఎం సేర్ఫ్), ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల లోని వివిధ బ్యాంకుల రీజనల్ మేనేజర్స్, బ్యాంకు మేనేజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, బ్యాంకు లింకేజి డి పి యంలు పి.రాజారావు, రమాకాంతలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఈ క్రింది అంశాల గురించి చర్చించడం జరిగింది. ఓరియంటేషన్ ఆన్ ఎస్ హెచ్ జి బ్యాంకు లింకేజీ యాక్టివిటీస్, క్యాష్ క్రెడిట్ లిమిట్, లోన్ ఇన్సూరెన్స్ ప్రొడక్ట్స్, ఆర్బిఐ గైడ్లైన్స్, ఎన్ ఆర్ ఎం కాన్సెప్ట్ ప్రకారం అంశాలను తెలియజేశారు.

## కిష్టారం సింగరేణి ఓపెన్ కాస్ట్ బాంబ్ బ్లాస్టింగ్‌ను అడ్డుకున్న రైతులు

### ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి హామీ తో రైతుల ఆందోళన విరమణ

సత్తుపల్లి నీలగిరి వార్త:

ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం కిష్టారం సింగరేణి ఓపెన్ కాస్ట్ విస్తరణలో భాగంగా రైతుల నుంచి సేకరించనున్న భూములకు ఎకరాకు 35 లక్షలు నష్టపరిహారం చెల్లించాలంటూ రైతులు ఆందోళన దిగారు. ఓపెన్ కాస్ట్ లో బాంబ్ బ్లాస్టింగ్ల ను అడ్డుకొని తమ భూముల్లో నిరసన వ్యక్తం చేశారు. బాధితుల సమాచారం మేరకు హుటాహుటిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. రైతులతో మాట్లాడి విషయాన్ని ఎమ్మెల్యే మట్టా రాగమయి దృష్టికి తీసుకు వెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే మట్టా రాగమయి జిల్లా కలెక్టర్ , కల్లూరు ఆర్డీవో అధికారులతో మాట్లాడి రైతులకు న్యాయం జరిగేలా రైతుల పక్షాన అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.



## కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం

ఖమ్మం, బ్యూరో నీలగిరి వార్త



ఏఐసిసి ఆదేశాల మేరకు ఏ.ఐ సి.సి,ఎస్సి సెల్ విభాగం,,టి.పి.సి.సి ఎస్సీ విభాగం పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి హెూం శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ తో ప్రదర్శనగా వెళ్లి పాత బస్టాండ్ సెంటర్ నందు రాస్తారోకో నిర్వహించి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య ఆద్వర్యంలో దిష్టి బొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ పై రాజ్యసభలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.వెంటనే కేంద్ర మంత్రివర్గం నుంచి హెూం శాఖ మంత్రి అమిత్ షా ను బర్తఫ్ చేయాలని డిమాండ్ చేశారు.దేశ ప్రజలకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డా,,బి.ఆర్.అంబేద్కర్ అంటే గౌరవం లేదు అని విలువలేదు అని రాజ్యసభలో అంబేద్కర్ ను చిన్నచూపు చూడడం సిగ్గుచేటు అని అన్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసే కేంద్ర మంత్రిగా నేడు మీరు చలామణి అవుతున్నారని,అది మరిచి ఒక దళిత వర్గానికి చెందిన మేధావిని అవమానకరంగా రాజ్యసభలో మాట్లాడటం అనేది తగదని ,వెంటనే భారత ప్రజలకు క్షమాపణ చెప్పి కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని ప్రధాన డిమాండ్ గా మేము కోరుతున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో టి.పి.సి.సి సభ్యులు, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహరావు, జిల్లా జిల్లా మహిళా,మైనారిటీ,సేవాదళ్ అధ్యక్షులు దొబ్బల సౌజన్య,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,సయ్యద్ గౌస్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, మద్దినేని రమేష్, జిల్లా ఐ.ఎన్.టి.యు.సి ఓ.బి.సి, సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, చంద్రిక,కాళంగి కనకరాజు, షేక్ వాసిం భాయ్, చంద్రగిరి నగేష్, నారపోగు సుదర్శన్, భూక్యా సురేష్ నాయక్,పాషా, రాకేష్,కందుల శ్రీనివాస్, కొలిపొంగు రమేష్,చింతపల్లి రామయ్య, అన్వేష్ గౌడ్, యాసబోయిన శ్రీశైలం, బెజ్జం గంగాధర్, జాని, తోళ్ళ రాకేష్,తాళ్ళ వేంకటేశ్వర్లు, కొండా శ్రీను,రాయబారపు కవిరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## హెూం మంత్రి అమిత్ షాను వెంటనే భర్త రఫ్ చేయాలి

### కేంద్ర హెూం మంత్రి వాక్యలను నిరసిస్తూ ఖిలా వరంగల్ లో దిష్టిబొమ్మ దగ్ధం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



నిన్న రాజ్యసభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత సామాజిక ఉద్యమకారులు అయిన అంబేద్కర్ను అవమానిస్తూ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం ఖిలా, వరంగల్ పడమరకోట అంబేద్కర్ విగ్రహం ముందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నిర్మించిన భారత రాజ్యాంగం ద్వారా పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికై ఆయన్ని గేలిచేసి మాట్లాడడం బ్రాహ్మణీయ దురాహంకారానికి నిదర్శనమని వారు అన్నారు ఈ రోజు అణగారిన వర్గాలకు వివిధ వర్గాల ప్రజలకు హక్కులు కల్పించిన ఘనత డాక్టర్ అంబేద్కర్ ది అని వారన్నారు . గత దశాబ్దంగా దళిత మైనారిటీ జాతులపై వివిధ వర్గాల హక్కులపై మోడీ ప్రభుత్వం దాడులు చేస్తున్నదని వారు తెలిపారు .

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ టి ఏ కె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల నాగరాజు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ మైదం సంజీవ అంబేద్కర్ సంఘం నాయకులు మోహన్ మానవ హక్కుల వేదిక నాయకులు పాలకుర్తి సత్యం మైదం పాణి బండి కుమారస్వామి పి వై ఎల్ జిల్లా నాయకులు హరిబాబు ఇనుముల కృష్ణ ఎండి అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల భవన్ కార్యాలయం వెంటనే ఏర్పాటు చేయాలి

### - బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు.

స్టాఫ్ రిపోర్టర్ వరంగల్.



కూల్చివేసిన ఆజంజాహి మిల్లు కార్మికుల భవనం స్థానంలో వెంటనే కార్మికుల భవన్ కార్యాలయం ఏర్పాటు చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం మధ్యాహ్నం ఓ సిటీలోని క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆజంజాహి మిల్లు స్థలంపై స్వచ్ఛందంగా కార్మికుల తరుపున మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ లోని మిల్లు స్థలం కార్మికులకు అందరికీ చెందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రదీప్ రావు కోరారు. ఈ కూల్చివేత విషయంపై స్పందించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. నగరం నడిబొడ్డున ఇలా జరగడం సరికాదని, 3, 4 రోజులలో కార్మికుల భవనానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని ఆయన కోరారు. మళ్ళీ ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకొని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎర్రబెల్లి కోరారు. ప్రభుత్వంలో ఉన్న అధికారులు 70 సంవత్సరాల చరిత్ర గల భూమికి ఎలా అనుమతులు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. దీనికి సహకరించిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్, మాజీ మేయర్ టి.రాజేశ్వర్ రావు, వన్నాల వెంకటరమణ, వంగాల సమ్మిరెడ్డి, ఎస్.పరమేశ్వర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజే మిల్లు కార్మికులకు అండగా బిఆర్ఎస్ పార్టీ: మాజీ ఎమ్మెల్యే నరేందర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



ఆజంజహి మిల్లు కార్మికులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వెల్లడించారు. గురువారం సాయంత్రం శివనగర్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నరేందర్ మాట్లాడుతూ వరంగల్ నగరంలో గత రెండు రోజులుగా ఆజాంజహి మిల్లు స్థలం యొక్క సినిమా నడుస్తోందన్నారు. 2023 మార్చి నెలలో ఎవ్వరికీ సంబంధం లేకుండా స్థలాన్ని వస్త్ర వ్యాపారి కాసం నమఃశివాయ కొనుక్కున్నాడని వివరించారు. ఆ స్థల విషయం మా దృష్టికి రాగానే జిల్లా కలెక్టర్ కు, ఉన్నతాధికారులకు తెలియచేయడం జరిగిందన్నారు. అమాయకుడిలా ఈ స్థల పూజలో పాల్గొన్న కొండా మురళి స్పష్టతలేని మాటలు మీడియా సమావేశంలో మాట్లాడారని నరేందర్ విమర్శించారు. వరంగల్ తూర్పులో కబ్జాలకు పాల్పడేది ఎవరు? అని ఆయన ప్రశ్నించారు. కార్మికుల స్థలంలో కార్మిక భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో మేము అధికారంలోకి రాగానే ఆ స్థలంలో కార్మిక భవనం నిర్మాణం చేపడతామని నరేందర్ ప్రకటించారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు టి.రమేష్ బాబు, కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, మరుపల్ల రవి, కె.రాజేందర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## డేర్ కళాశాలలో ప్రారంభమైన నేషనల్ క్యాడెడ్ కార్ప్స్

### ఎన్సిసి శిక్షణ తరగతులు

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్19:



దరిపల్లి విద్యాసంస్థలలో భాగమైన దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డేర్ కళాశాల) సత్యనారాయణపురం ఖమ్మం కళాశాలకు నేషనల్ క్యాడెడ్ కార్ప్స్ (ఎన్సిసి) కల్నల్ ఎస్.కె భద్ర కమాండింగ్ ఆఫీసర్ 11(టి) బెటాలియన్, ఎన్సిసి ఖమ్మం విభాగం వారు గురువారం కళాశాలను సందర్శించి విద్యార్థినీ విద్యార్థులకు శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ దరిపల్లి అనంతరాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ ఎన్సిసి విభాగం నందు ఇటీవల జరిగిన సెలక్షన్స్ లో సెలెక్ట్ అయిన విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ దరిపల్లి కళాశాల ఎన్సిసి యూనిట్ నందు జాయిన్ అయినా ప్రతి విద్యార్థిని విద్యార్థి యూనిటీ మరియు డిసిప్లిన్ అలవర్చుకోవాలని తద్వారా కళాశాల కి మంచి పేరు తేవాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల అకాడమిక్ ఇంచార్జ్ డాక్టర్ శిరీష, కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, ఎన్సిసి కోఆర్డినేటర్ రవి, అకడమిక్ ఇంచార్జ్ ప్రియాంక, ప్లేస్మెంట్ ఆఫీసర్ సతీష్, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఎస్.కె హమీదుల్ల, ఎన్ఎస్ఎస్ మరియు యుబీఏ కోఆర్డినేటర్ ప్రవీణ్, వివిధ విభాగాల అధిపతులు రవికుమార్, రమేష్, పుల్లయ్య, సంజన, నవీన్, కళ్యాణ్, కళాశాల టెక్నికల్ స్టాఫ్ విద్యాసాగర్, సోమశేఖర్, మౌనిష, లక్ష్మణ్, త్రివేణి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓగా నాగ పద్మజ



ఖమ్మం నీలగిరి వార్త

ఖమ్మం ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్ డిప్యూటీ సిఇఓ గా పదవీ బాధ్యతలు చేపట్టిన కె. నాగపద్మజ, గురువారం మర్యాదపూర్వకంగా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ని కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

## ఖమ్మం నగర పాలకంలో నూతన ఉద్యోగుల చేరిక



ఖమ్మం టౌన్ నీలగిరి వార్త

ఇటీవల గ్రూప్ -4 పరీక్షల్లో ప్రతిభ కనబరిచి వార్డ్ ఆఫీసర్లుగా ఎంపికైన వారిలో 43 వార్డ్ ఆఫీసర్లు, ముగ్గురు జూనియర్ అకౌంటెంట్స్ ను ఖమ్మం కార్పొరేషన్ కి ఇవ్వగా గురువారం 15 మంది వార్డ్ ఆఫీసర్లు,1 జూనియర్ అకౌంటెంట్ , జాయిన్అయి కమిషనర్ అభిషేక్ అగస్త్య ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.

## త్రివేణి క్రీడా సంరంభం



అమ్మ నగరంలోని త్రివేణి పాఠశాలలో వార్షిక క్రీడ ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇందులో ఇంటర్ హౌస్ కాంపిటీషన్స్ లో భాగంగా విద్యార్థులు నాలుగు హౌస్ల నుండి టీములుగా తయారై ఈ క్రీడల్లో పోటీపడ్డారు. కాబట్టి కోకో బ్యాడ్మింటన్ వాలీబాల్ మొదలైన అవుట్డోర్ గేమ్స్ తో పాటు చెస్ పేరెంట్స్ మొదలైన ఇండోర్ గేమ్స్ ని కూడా ఆడించడం జరిగింది. ఈ క్రీడా ఉత్సవాల సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల చేత మార్చి ఫస్ట్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి క్రీడలు ఎంత దోహదం చేస్తాయని శారీరక దారుణ్యంతోపాటు మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో అవసరం అని అన్నారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉత్తమ పౌరులుగా ఎదుగుతూ ఉన్నత స్థానాలను అధిరోహించాలని అన్నారు. త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు త్రివేణి పాఠశాల సి ఆర్ ఓ మురళీకృష్ణ ఖమ్మం వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు ఈ క్రీడా ఉత్సవంలో పాలుపంచుకున్నారు.

## వరంగల్ గంగపుత్ర సొసైటీకి స్థానం కల్పించాలి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



హైదరాబాద్ బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య కేంద్రములో జరిగిన తెలంగాణ సహకార యూనియన్ లిమిటెడ్ వార్షిక సర్వసభ్య సమావేశములో తెలంగాణ సహకార యూనియన్ లో వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీకి సభ్యత్వము కల్పించాలని తెలంగాణ సహకార యూనియన్ ఛైర్మెన్ మోహన్ రెడ్డికి వినతి పత్రము అందిచిన తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర అనంతరము తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచు తెలంగాణ రాష్ట్రంలోని హౌసింగ్ సొసైటీలకు సభ్యత్వము కల్పించి ఒకే వేదిక పైకి తీసుకురావాలన్నారు.

## పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన శాయంపేట ఎస్.ఐ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



పరకాల డివిజన్ శాయంపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్.ఐ గా బాధ్యతలు చేపట్టిన పరమేశ్వర్ గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ప్రజలు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గట్లుగా నిజాయితీతో పని చేయాలని సిపి నూతన ఎస్.ఐ కి సూచించారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించండి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే.**

**క్షేత్ర స్థాయి లో సర్వే తీరు పరిశీలన.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అన్నారు.నగర పరిధి 17 వ డివిజన్ ఆదర్శ కాలనీ లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ సర్వే తీరు ను కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ భూమి ఉండి గృహ నిర్మాణం కోసం సమగ్ర సర్వే ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా సర్వే నిర్వహిస్తున్న తరుణంలో వాస్తవ సమాచారం నమోదు చేయాలని అర్హులైన లబ్ధిదారులు గృహ నిర్మాణానికి అవసరమైన స్థలాల తో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డును పరిశీలించాలని రేషన్ కార్డు లో తప్పనిసరిగా లబ్దిదారుల పేరును ఉండేలా చూడాలని కమిషనర్ అన్నారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ కృష్ణా రెడ్డి ఆర్ ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు కాంగ్రెస్‌లో అసలైన కాంగ్రెస్ నాయకులకు అన్యాయం

**పార్టీ ఫిరాయింపుదారులకే పెద్ద పీట**

**పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి పార్టీకి గెలుపు కారణమైన కార్యకర్తల పై చిన్న చూపు**

**గుండాలకు రౌడీషీటర్లకే సముచిత స్థానం**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నియోజకవర్గం లో కాంగ్రెస్ నమ్ముకున్న కార్యకర్తల నాయకుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని కాంగ్రెస్ పార్టీ కోసం శ్ర కార్యకర్తలను చిన్నచూపు చూస్తున్నారని. పిరాయింపుదారులకే పెద్దపీట వేస్తూ సంక్షేమ పథకాలలో పార్టీ పదవులు కూడా వారికే కట్ట పెడుతున్నారని ఇతర పార్టీలో ఉన్నప్పుడు వారు కాంగ్రెస్ ను కొండ సురేఖను కొండ మురళిని నానా దుర్భాషలాడి కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి చిత్రవధులకు గురి చేసిన వారికే పెద్దపీట వేస్తున్నారని పార్టీలోనే ఉంటూ పార్టీ గెలుపుకు కృషి చేసిన కార్యకర్తలను పట్టించుకోకపోవడంతో అన్యాయమని. తూర్పు కాంగ్రెస్ కార్యకర్తలు దిక్కు దోచని స్థితిలో కార్యకర్తలు ఉన్నారని. ఇప్పటికైనా పార్టీ కోసం ఎవరైతే శ్రమించి గెలుపుకు కారణమయ్యారు వారికె పార్టీలో సముచిత స్థానం కల్పించాలని కోరారు. లేనిపక్షంలో పీసీసీ దృష్టికి తీసుకెళ్లి కార్యకర్తలతో గాంధీభవన్ ఎదుట ఆమరణ దీక్ష చేస్తామని వరంగల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కరాటే ప్రభాకర్ 34వ డివిజన్ శివనగర్లోనీ తన నివాసం వద్ద డివిజన్ కు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి గురువారం సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ సమావేశంలో విషయాలను వెల్లడించారు. గత 30 సంవత్సరాల నుండి పార్టీలు మారకుండా కేవలం కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఉన్నానని తాను ఎప్పుడు పదవులకు ఆశించలేదని ప్రతిపక్షంలో ఉన్న అధికార పక్ష నాయకులు ప్రలోభ పెట్టిన ఏ పార్టీలోకి వెళ్లలేదని. ఇతర పార్టీల నాయకులు పార్టీలో చేరాక ఎంపీ ఎన్నికలలో తూర్పు నియోజకవర్గంలో ఓటింగ్ శాతం తగ్గిందని గమనించాలని గుర్తు చేశారు. కొండ దంపతులు ఇకనైనా కష్టపడ్డ కార్యకర్తలకు సమచిత న్యాయం కల్పించాలని అన్నారు. సమావేశంలో ఆయనతోపాటు స్థానిక మహిళ కాంగ్రెస్ నాయకులు సంతోషిని, అంజమ్మ, స్వరూప, మాధవి, ఆజరా, రమ్య, కాంగ్రెస్ నాయకులు బాసెట్టి వెంకటేశ్వర్లు, పాము వెంకన్న, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ గంగపుత్ర సొసైటీకి స్థానం కల్పించాలి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హైదరాబాద్ బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య కేంద్రములో జరిగిన తెలంగాణ సహకార యూనియన్ లిమిటెడ్ వార్షిక సర్వసభ్య సమావేశములో తెలం గాణ సహకార యూనియన్ లో వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీకి సభ్యత్వము కల్పిం చాలని తెలంగాణ సహకార యూనియన్ ఛైర్మెన్ మోహన్ రెడ్డికి వినతి పత్రము అందిచిన తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గం గపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర అనంతరము తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచు తెలంగాణ రాష్టంలోని హౌసింగ్ సొసైటీలకు సభ్యత్వము కల్పించి ఒకే వేదిక పైకి తీసుకురావాలన్నారు.

# ఆర్టీసీ ఆదాయానికి గండి కొడుతున్నఉన్నతాధికారులు నిర్ణయాలు

**రద్దు చేసిన బస్సులను కొనసాగించాలి.....**

**కార్మికులపై ఆర్.టీ.సి డి.యం వేధింపులు ఆపాలి....**

**ఉన్నతాధికారుల మొండి వైఖరికి నిరసనగా ఆర్టీసీ డిపో ముందు సిపిఎం ధర్నా....**

**డిసెంబర్ నెలాఖరుకు బస్సులు పునరుద్ధరిస్తాం...**

**డిపో మేనేజర్ హామీ....**





భద్రాచలం టౌన్ నీలగిరి వార్త :

భద్రాచలం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులను రద్దు చేయడం వల్ల ఆర్టీసీ ఆదాయానికి గండి పడుతుందని ఇటువంటి నిర్ణయాలు ఆర్టీసీ ఆర్.ఎం మరియు భద్రాచలం డిఎం లు తీసుకోవడం సరైనది కాదని, రద్దు చేసిన ఆర్టీసీ బస్సులను వెంటనే పునరుద్ధరించాలని, భద్రాచలం డిపోలో కార్మికులపై ఆర్టీసీ డిఎం వేధింపులు ఆపాలని, సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ధర్నా వద్దకు ఆర్టీసీ డి.ఎం తిరుపతిరావు వచ్చి డిసెంబర్ నెల చివరినాటికి రద్దు చేసిన బస్సులను పునరుద్ధరిస్తామని, కార్మికుల సమస్యలపై జేఏసీ నాయకులతో చర్చిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు లు మాట్లాడుతూ దక్షిణ అయోధ్యగా పిలవబడుతున్న భద్రాచలం పుణ్యక్షేత్రానికి అనేక రాష్ట్రాల నుంచి భద్రాచలం వచ్చే భక్తులకు ఆర్టీసీ ప్రయాణం దూరం అవుతున్న పరిస్థితి ఏర్పడుతుందని, భద్రాచలం నుండి బి హెచ్ సి ఎల్, కెపిహెచ్బి, చెన్నై, శ్రీశైలం తదితర బస్సులు రద్దు చేయడం తో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రైవేటు ట్రావెల్స్ వైపు వెళ్లి అధిక భారాన్ని మోయవలసిన పరిస్థితి వస్తుందని అన్నారు. మణుగూరు, కొత్తగూడెం, సత్తుపల్లి తదితర డిపోల నుండి మియాపూర్ వరకు మూడు మస్తర్లతో బస్సులు నడుపుతున్నప్పుడు భద్రాచలం నుంచి నడపడానికి వస్తున్న ఇబ్బంది ఏమిటి అని వారు ప్రశ్నించారు. గత నెల రోజుల క్రితమే సిపిఎం పట్టణ కమిటీ ఆర్టీసీ భద్రాచలం డిఎంకు వినతిపత్రం సమర్పించినా స్పందించకపోవడం దారుణమని అన్నారు. కూనవరం విఆర్ పురం సర్వీసులను కూడా తగ్గించడం సరైనది కాదని తక్షణమే ఆ ప్రాంతం వైపు సర్వీసులు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీ ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని నడపాలి తప్ప కేవలం లాభాలు మాత్రమే చూడకూడదు అని అన్నారు. ముఖ్యమైన ప్రాంతాలకు బస్సులు రద్దు చేయడం వల్ల ప్రైవేటు ట్రావెల్స్ పెరిగాయని ఇది పరోక్షంగా ప్రైవేటు ట్రావెల్స్ కి గులాంగిరి చేస్తున్నట్లుగా ఉందని అన్నారు. ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు ఆర్టీసీ బస్టాండ్ ముందు నిలుపుదల చేసి ఆర్టీసీ ఆదాయానికి గండి కొడుతుంటే చూస్తూ ఎలా ఊరుకుంటారని ప్రశ్నించారు. కార్మికులకు పని భారం పెంచుతూ కార్మికుల శారీరకంగా మానసికంగా ఒత్తిడికు గురయ్యే పద్ధతుల్లో వ్యవహరించడం సరైనది కాదని, కార్మికులకు అనారోగ్యం సందర్భంలో హాస్పటల్ కు స్వయంగా డిపో మేనేజరు లెటర్ ఇచ్చి పంపవలసిన బాధ్యత ఉందని అది కూడా ఇక్కడ జరగడం లేదని అన్నారు. కార్మికుల హక్కులు కాలరాస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్మికుల చట్టాలు అమలు చేయాలని వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఉన్నతాధికారులు కలిసి పనిచేస్తేనే ఆర్టీసీ పురోగతి సాధ్యమవుతుందని, గతంలో భద్రాచలం ఆర్టీసీ డిపోకు అనేక అవార్డులు, రివార్డులు పొందిన చరిత్ర ఉన్నదని పేర్కొన్నారు.ఇచ్చిన హామీ అమలు చేయకుంటే రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు,డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు యుస్తెల జ్యోతి, ఎన్ నాగరాజు, కుంజ శ్రీనివాస్, కోరాడ శ్రీనివాస్, సంద్రా భూపేంద్ర, ఎస్ .డి.ఫిరోజ్, ఏ రత్నం, ఏ జేగౌతమి, వై. పూర్ణ, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి డి సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో బిజెపి కాంగ్రెస్‌ను ఓడించండి

**ప్రజాశాంతి పార్టీ సర్పంచ్ లకు భారీ నిధులు**

**వంద రోజుల్లో గ్రామ అభివృద్ధి**

**ముగ్గురు మంత్రులున్న ఖమ్మం అభివృద్ధి శూన్యం**

**ప్రజాశాంతి పార్టీ బలోపేతం కోసం రాష్ట్రవ్యాప్త క్యాంపియన్లు**

**విలేకరుల సమావేశంలో డాక్టర్ కే ఏ పాల్**




ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, డిసెంబర్ 19:

త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి పార్టీలను ఓడించాలని, ప్రజాశాంతి పార్టీ ద్వారా గెలిచిన సర్పంచ్ లకు భారీగా నిధులు కేటాయిస్తూ వంద రోజుల్లో ఆ గ్రామాలను సమగ్ర అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కె ఏ పాల్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. , ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేక బిజెపి, కాంగ్రెస్ పార్టీలు దేశ ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన అభివృద్ధికి దూరంగా కొనసాగుతు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, అవినీతి పాలన చేసిన బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఇంటికి సాగనంపారని ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా కూడా భద్రాచలం నుంచి ఖమ్మం దాకా రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, ఎక్కడ చూసినా అభివృద్ధి ఆనవాళ్లు కనిపించలేదని, దోచుకోవటం దాచుకోవటమే వారికి పనిగా మారిందని దుయ్యబట్టారు. ప్రజలపై చిత్తశుద్ధి లేని కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలను వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మిగులు బడ్జెట్ గా ఉన్నా రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా తయారు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాశాంతి పార్టీ ద్వారా గెలిచే గ్రామ సర్పంచ్ కి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ఇచ్చిన మాట ప్రకారం 100 రోజుల్లో సమగ్ర అభివృద్ధి చేసి చూపిస్తామని అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజాశాంతి పార్టీ బలోపేతం కోసం క్యాంప్యాన్లను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. విదేశాల నుంచి డబ్బును సేకరించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని, తాగునీరు విద్యా ,వైద్యం, ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే గ్రామ సర్పంచ్ అభ్యర్థులు ప్రజాశాంతి పార్టీని ఆదరించి పెద్ద ఎత్తున చేరికలు చేపట్టాలని డాక్టర్ కె ఏ పాల్ పిలుపునిచ్చారు.

# "ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి"

**ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ విజయసింగ్**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 19



మునగాల: మండలపరిధిలోని గణపవరం, తిమ్మారెడ్డి గూడెం, కొక్కిరేణి,గ్రామపంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్ల ఆన్లైన్ సర్వే శ్రీ విజయ్ సింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గృహ నిర్మాణశాఖ సూర్యాపేట, జె.ఎస్.ఎన్.మూర్తి, మరియు వర్క్ ఇన్స్పెక్టర్ అబ్దుల్లా, పరిశీలించనైనది విజయ్ సింగ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాట్లాడుతూ,ఈనెల 25వ తేదీలోగా అందరూ ఇంటింటి సర్వేనుపూర్తిచేయాల్సిందిగా ఆదేశించిఉన్నారు,మరియు సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకతతో ఇంటింటి సర్వేచేయాల్సిందిగా మరియు వెంట వెంటనే రిపోర్ట్ సబ్మిట్ చేయాల్సిందిగా, ఎవరైనా లబ్దిదారులు అందుబాటులో లేనట్లయితే వెంటనే టామ్ టామ్ లేదా ఫోను వాట్సాప్ ద్వారా ఇందిరమ్మ కమిటీలద్వారా తెలియజేసిహాజరుకావలసిందిగా మరియు ఫోటోదిగాల్సిందిగావారు తెలియజేసినారు, ఈ కార్యక్రమం లో తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంపీఓ ధారా శ్రీనివాస్, గణపవరం పంచాయతీ కార్యదర్శి వీరారెడ్డి, తిమ్మారెడ్డి గూడెం, పంచాయతీ కార్యదర్శి జావేద్, కొక్కిరేణి గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ పవన్ కుమార్, పాల్గొన్నారు, మరియు కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మునగాల హెడ్ క్వార్టర్లు, గృహనిర్మాణశాఖ మోడల్ ఇల్లు స్థల పరిశీలన మండల పరిషత్ కార్యాలయం మరియు రైతువేదిక పక్కన మరియు మునగాల ఎంఆర్ఓ ఆఫీస్ నందు పరిశీలించినారు,

# గ్రామపంచాయతీ కార్మికుల అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండ అందజేస్తూ నిరసన

మునగాల ప్రతినిధి
నీలగిరివార్త:డిసెంబర్ 19



మునగాల:రాష్ట్రప్రభుత్వం నిర్బంధాలతో అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని గ్రామపంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని సీఐటీయూ జిల్లా కమిటీసభ్యులు బచ్చలకూర స్వరాజ్యం అన్నారు.గురువారం గ్రామపంచాయతీ కార్మికులు మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఈరోజు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి మేమోరండం ఇస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల ధర్నాకు పర్మిషన్ ఇస్తున్నట్లే ఇచ్చి నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకొని గ్రామపంచాయతీ కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడం ఏమిటని, ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వానికి కార్మికుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని, కరోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, ప్రమాద బీమా పిఎఫ్ ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గురవమ్మ, గ్రామపంచాయతీ కార్మికులు వై పాపయ్య, వస్త్రం,రాములమ్మ, ముత్తయ్య, బిక్షం, సిఐటియు నాయకులు విజయ్ కుమార్, కిన్నెర వెంకన్న, ఎం వెంకన్న, పరశురాములు, రవి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# "డ్రగ్స్ నిర్మూలనపై పోస్టర్లు మరియు బ్యానర్లు ఆవిష్కరించిన మండలఅధికారులు"



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 19

మునగాల: గౌరవ జిల్లా కలెక్టర్ సూర్యపేట గారి ఆదేశానుసారం మునగాల మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు డ్రగ్స్ నిర్మూలన పై పోస్టర్లు బ్యానర్లు రిలీజ్ చేయడం జరిగినది అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించడం జరిగినది మరియు మాదకద్రవ్యాలు ఎవరు వాడరాదని, చట్టరీత్యా నేరమని తెలియపరచడం జరిగింది తద్వారా వచ్చే ఇబ్బందుల గురించి వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ వలిగొండఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత, స్కూల్లోని టీచర్లు అంగన్వాడీ టీచర్లు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన శాయంపేట ఎస్.ఐ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



పరకాల డివిజన్ శాయంపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్. ఐ గా బాధ్యతలు చేపట్టిన పరమేశ్వర్ గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ప్రజలు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గట్లుగా నిజాయితీతో పని చేయాలని సిపి నూతన ఎస్.ఐ కి సూచించారు.